



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 20, సెప్టెంబర్ 2025






# విద్యార్థులకు ఆసరాగా ఉపాధ్యాయులు

మణుగూరు
ఆర్.సి,సూర్య (మేజర్ న్యూస్)-
అడవితల్లి ఒడిలో జీవించే అమాయక గిరిజన చిన్నారులు చదువులకు దూరంగా ఉంటున్నారు.చదువుకోవాలనే తపన ఉన్నప్పటికీ వారి గ్రామం నుండి సరైన రోడ్డు సౌకర్యం లేక అక్కడే ఉంటున్నారు.సుమారు ఇరవై ఏళ్ళ నుండి ఛత్తీస్ ఘడ్ నుండి వలస వచ్చిన ఆదివాసీ ప్రజలు కొందరు తిర్లాపురం గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో పెద్దిపల్లి అనే నివాస గ్రామాన్ని ఏర్పరుచుకున్నారు.

- సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు
- చదువుకు దగ్గరగా ఆదివాసీ విద్యార్థులు
- ఆదర్శంగా నిలుస్తున్న తిర్లాపురం టీచర్లు

2 లో..



## ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు
- ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్

2 లో..

## మైనారిటీల సంక్షేమానికి కొత్త పథకాలు



2 లో..

- మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా
- రూ.30 కోట్లతో మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఆర్థిక సహాయం
- అక్టోబర్ 6 లోపు నమోదుకు అవకాశం

కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన'మరియు 'రేవంతన్నా కా సహారా-మిస్కీన్‌ల కోసం' అనే రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకూబ్ పాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన యస్.బి.ఐ.టి.



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్
రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి ఈ. వీరభద్ర సుజిత్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.

2 లో..

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

- విద్యాసంస్థల్లో మౌలిక వసతుల పై దృష్టి సారించా
- ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





2 లో..



ఖమ్మం
సూర్య బ్యూరో
ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు.

## సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూసేకరణ పనులు వెంటనే పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి
  సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్
- భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో..

# విద్యార్థులకు ఆసరాగా ఉపాధ్యాయులు..



గ్రామంలోని చిన్నారులు కొందరు విద్యార్థులు చదువులను కూడా కొనసాగించేవారు. కానీ కాలక్రమేణా మణుగూరు సింగరేణి ఉపరితల గనుల ఏర్పాటులో భాగంగా పెద్దిపల్లి గ్రామాన్ని తొలగించాల్సివచ్చింది. దీంతో ఆ గ్రామం తిర్లాపురం గ్రామానికి దూరంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అప్పటినుండి అక్కడి చిన్నారులు చదువుకు దూరమయ్యారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో హాజరుశాతం పెంచే దిశగా అడుగులు వేసింది. ఈ క్రమంలో తిర్లాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పెద్దిపల్లి గ్రామంలో చదువులను మధ్యలో ఆపిన విద్యార్థులు ఉన్నారని తెలుసుకుని గ్రామానికి వెళ్లారు. కానీ పెద్దిపల్లి గ్రామం నుండి చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఉపాధ్యాయులు చిన్నారుల తల్లిదండ్రులు ఆలోచనలో పడ్డారు. కానీ తిర్లాపురం పాఠశాల ఉపాద్యాయులు మాత్రం ఆదివాసీ చిన్నారులను చదువుకు దగ్గర చేయాలని అందరూ కలిసి ఒక నిర్ణయం తీసుకున్నారు. మీ పిల్లలను బడికి పంపించండి రవాణా ఖర్చులు మేము భరిస్తామని భరోసా ఇచ్చారు.వెంటనే పెద్దిపల్లి గ్రామం నుండి తిర్లాపురం పాఠశాల వరకు ఆటోను ఏర్పాటు చేశారు. ప్రతీరోజు ఆటోద్వారా పద్దెనిమిది వివిధ తరగతులకు చెందిన చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు.అంతే కాకుండా చిన్నారులకు కావలసిన కనీస అవసరాలను సైతం తీర్చి బడిబాట పట్టించారు.ప్రస్తుత సమాజంలో మనం మన ఉద్యోగం చేస్తున్నామా లేదా అని ఆలోచించే పరిస్థితులలో అమాయక ఆదివాసీ చిన్నారులకు చదువును అందించాలనే మంచి ఆలోచనలతో ముందుకు సాగుతున్న తిర్లాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాద్యాయులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.ప్రస్తుతం ఆ చిన్నారులు గ్రామం నుండి కొంత రహదారి వర్షాలకు పూర్తిగా ఇబ్బందికరంగా



ఉన్నప్పటికీ కొంత దూరం నడిచివచ్చి అక్కడనుండి ఆటోలో క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

**-విద్యార్థులకు సరైన దుస్తులు కూడా లేవు..**

ఎంతో కష్టపడి పెద్దిపల్లి గ్రామంలోని చిన్నారుల తల్లిదండ్రులను ఒప్పించి సొంత ఖర్చులతో రవాణా సౌకర్యం కల్పించాము.కానీ విద్యార్థులకు సరైన దుస్తులు, బ్యాగులు,తినడానికి సరైన ప్లేట్లు కనీసం కాళ్లకు చెప్పులు లేకుండా పాఠశాలకు వస్తున్నారని వారిని ఎవరైనా ఆదుకుని వారి చదువుకు కావలసిన వస్తువులను అందిస్తే ఇంకా ఉత్సాహంగా ప్రభుత్వ పాఠశాలకు వస్తారని ఉపాధ్యాయులు కోరుతున్నారు. సమాజంలో ఏది సాధించాలన్న చదువు తప్పనిసరి.అమాయక ఆదివాసీ చిన్నారులకు చదువును దగ్గర చేసిన ఉపాధ్యాయులు మీరు గ్రేట్.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** పెదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ. 3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ. 58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పెదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హొదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)–** ెసెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యూ.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు.ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సి సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి., బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు, అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్, పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా, ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి



సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన యస్.బి.ఐ.టి.

రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి ఈ. వీరభద్ర సుజిత్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత మే నెలలో వరంగల్ క్రాస్ రోడ్ నందు జరిగిన ప్రమాదంలో సుజిత్ తండ్రి శంకర్రావు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఓదార్చి, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని తెలియజేశారు. 'ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, అర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యాన్ని ఇవ్వడానికి ఇటువంటి ఆలోచన చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి కొత్త పథకాలు

ఈ పథకాల కోసం రూ.30 కోట్లు కేటాయించగా, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ శుక్రవారం ప్రారంభమైందని తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన'లో భాగంగా వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధి పొందేందుకు రూ.50,వేలు గ్రాంట్ ఇస్తారని, రేవంతన్నా కా సహారా, మిస్కీన్ల కోసం ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు మరియు ఒక్కొక్కరికి రూ.1 లక్ష గ్రాంట్ ఇస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ వివరాలను అక్టోబర్ 6, 2025 లోపు టిజిఓబిఎంఎంఎస్.సిజిజి.జిఓవి.ఐఎన్ వెబ్పోర్టల్లో నమోదు చేసుకోవాలని అన్నారు.

# భద్రాచలంలో మెడికల్ మాఫియా

**ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ ఒకరిది..**
**షాపు ఇంకొకరిది..**
**- పట్టుబడితే ఫార్మసిస్ట్ దొంగ..**
**-తప్పించుకుంటున్న షాపు ఓనర్**
**- సర్టిఫికెట్ ఇస్తే నెలకు రూ. 1,000/-**
**- నుంచి రూ.2,000/- మాత్రమే.**
**విచ్చలవిడిగా యాంటీ బయాటిక్, అబార్షన్ మాత్రలు**
**- త్వరలో జిల్లా కలెక్టర్ కు మెడికల్ మాఫియా పై మెమోరండం అందజేస్తాం..**
**- మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి పా ల్ రాజు..**



భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్ ):-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మెడికల్ మాఫియా రోజు రోజుకి పెరుగుతూ కొత్తగూడెం,ఖమ్మంని మించిపోతుందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పా ల్ రాజ్ అన్నారు.. భద్రాచలం పట్టణ స్థానిక ఆదర్శనగర్ కాలనీ యందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. గురువారం జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశ%శీ% నకు ఆ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ అల్లాడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం, ఆయన మాట్లాడుతూ, డాక్టర్ ప్రిస్కృప్సన్ లేకుండానే వైద్యం చేస్తున్నా మెడి కల్ షాపు ఓనర్లు, కొందరు విచ్చలవిడిగా యాంటీబయాటిక్ అబార్షన్ టాబ్లెట్ లు అమ్ముతున్నారు. ఫార్మసీ చట్టం 1948 సెక్షన్ 42 ప్రకారం రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ తప్ప మరే వ్యక్తి మందులు పంపిణీ చేయకూడదు. అర్హత లేకుండా చేస్తే 6 నెలల జైలు శిక్ష లేదా రూ.1000 వరకు జరిమానా లేదా రెండూ విధిస్తారు. ఈ విషయం తెలిసి కూడా భద్రాచలం పట్టణ%శీ% లో 80 శాతం మెడికల్ షాప్ ల్లో అర్హత కలిగిన ఫార్మసిస్ట్ లేకుండానే నడిపిసున్నారని అన్నారు.. ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ ఒకరిది మెడికల్ షాపు ఇంకొకరిదిగా నిర్వహిస్తూన్నారు.. బీఫార్మసీ సర్టిఫికెట్ కు నెలకు రూ,1000/- నుంచి రూ, 2000 వేలకు మెడికల్ షాప్ వారు సర్టి ఫికెట్ తీసుకుని వారికి చెల్లిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని ఆయన తెలిపారు.. ప్రతి మందు పై 200% లాభం మెడికల్ షాప్ వారు ఆర్జిస్తున్నారనేది మా సర్వేలో తేలిందని తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ మండలి ప్రకారం డాక్టర్స్ ప్రిస్క్రిప్షన్ మీద ఔషధాలను జనరిక్ పేరుతోనే రాయాలని కంపెనీ బ్రాడ్ పేరుతో వ్రాయకూడదని అదికూడా అర్థమయ్యేటట్లు వ్రాయాలని చె ప్పుతున్న పట్టించుకునే డాక్టర్ లేరు. డాక్టర్ ఎందుకు వ్రాయరు అంటే ఆ ఔషధాలు. అదే మెడికల్ షాపులో కొనాలని తద్వారా అధిక లాభం పొందవచ్చు అనే ఉద్దేశంతో వ్రాయటం లేదని ఆయన పేర్కొన్నారు.. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం అవడం వలన చిన్న చిన్న రోగాలకు మెడికల్ షాప్ వారిని సంప్రదించి మందులు తీసుకుంటు ఉన్నారు.. మెడికల్ షాప్ లో అర్హతలేని వ్యక్తులు పని చేయడం వలన ఇష్టం వచ్చిన మందులను ఇచ్చి రూపాయి మందుకు పది రూపాయలు వసూలు చేసి పంపిస్తున్నారు... వీటివలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.. ప్రిస్క్రిప్షన్ లేకుండానే విచ్చల విడిగా మాత్రలు అమ్ముతున్నా వారిపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ స్పందించి మెడికల్ షాపుల పై తనిఖీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.. భద్రాచలం మెడికల్ షాపులు సిండికేట్ గా ఏర్పడి మెడికల్ దందా చేస్తున్నారని అమాయక ప్రజలను దోచుకుంటున్నారని, భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఓ వ్యక్తి అంతా తానై తమ భుజస్కందాలపై వేసుకొని ప్రైవేటు మెడికల్ షాపులకు అక్రమార్గంలో లైసెన్సులు ఇప్పించి మెడికల్ దం దా ను నడిపిస్తూన్నాడని ఆరోపించారు.. జిల్లా డ్రగ్ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ఏజెన్సీ ప్రజల ని దోసుకుంటూ నిరుపేదల మీద భారం మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..మెడికల్ మాఫియా పై జిల్లా డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ తనిఖీలు నిర్వహించాలని, నాసిరక%శీ% మందులు అమ్మకుండా నివారణ చేయాలని, అధిక రేట్లు తగ్గించాలని, ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ లేకుండా మరొకరి పేరున ఉన్న మెడికల్ షాపుల పై చర్యలు చేపట్టాలని వెంటనే సీజ్ చెయ్యాలని కోరారు... త్వరలోనే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న మెడికల్ మాఫియా దందాపై జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో సహా అందజేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో దేగల వంశీ తుమ్మల రాణి,అల్లాడి జయ, ఎర్రబోతుల నరసమ్మ, దేగల వెంకటమ్మ, దాసరి రమణ, దాసరి సామ్రాజ్యం, రమణమ్మ, గంగా భారతి, తుమ్మల, విజయ్,బట్టు లక్ష్మి, బట్టు జోష్ణ తగిరులు పాల్గొన్నారు...

## పల్లెలు అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి

-ప్రతిగ్రామానికి పటిష్టమైన రోడ్లు నిర్మించడమే లక్ష్యం
-రూ.10 కోట్లతో రేగళ్ల, కరకవాగు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ చేపడుతున్నాం
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
-మండలంలో రూ.1.48కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం




లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ర న్యూస్)- రహదారుల సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి జరుగుతున్న పనుల దృశ్యాలు దర్శనమిస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని బంగారుచెలక, లక్ష్మీపురం, మైలారం, రేగళ్ల, గట్టుమల్ల గ్రామపంచాయితీల పరిధిలో రూ.1.48కోట్ల డిఎంఎఫ్టి, ఎన్ఆర్ఈజిఎస్, ఎస్సిపి నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు, పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల పరిధిలోని రేగళ్ల-కరకవాగు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగుకు రూ.10కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రోడ్డు పూర్తయితే రవాణ సమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామాల అనుసంధాన రోడ్లు, అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులు పటిష్టంగా నిర్మిస్తామని, భవిష్యత్తులు రావణసమస్యలు లేకుండా పరిస్కారం చూపెడతామన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి సాదిస్తుందని, ప్రతి గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు అనతికాలంలోనే సమకూరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీను, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, నూనావత్ గోవిందు, కోడి లింగయ్య, పరుపర్తి రాజు, జోగా రాజబాబు, రమేష్, సర్వాన్, శాపావత్ రవి, జర్పుల ఉపేందర్, మాడెం ప్రసాద్, రాంబాబు, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, మోహన్, ఎంపిడివో అంకుబాబు, ఆర్ఐ ప్రవీణ్, అధికారులు రవి, వీరన్న, మహాలక్ష్మి, శివలాల్, మెస్సు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- దసరా పండుగను పురస్కరించుకొని ముందస్తుగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ సరోజిని ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పూలు సేకరించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో నృత్యాలు వేసి ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ బతుకమ్మ సాంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలంగాణ బతుకమ్మ వైభవం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడు ఎస్ఐ గా బాధ్యతలుచేపట్టిన శ్రీనివాసరెడ్డి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని బోడు పోలీస్ స్టేషన్ ఎస్ ఐగా శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన పొడిశెట్టి. శ్రీకాంత్ కామేపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్ళారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఏ సమస్య వచ్చినా నిర్భయంగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి వాలీబాల్, కోకో పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన యెన్ మనీష్ జగన్ పి హర్షత్తులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి షాహిద్ ఆఫ్రిది, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని లో బాలికల కబడ్డీ సెలక్షన్స్

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పాల్వంచ బూర్గంపాడు ములకపల్లి మండలాల అండర్ 14, అండర్ 17 బాల బాలికల జోనల్ స్థాయి క్రీడలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి ప్రారంభించారు.ఈ పోటీలలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు 200మంది పాల్గొన్నారు.సెలక్ట్ అయిన బాలబాలికలను జిల్లా స్థాయికి పోటీలకు పంపనున్నారు.



సూర్య

శనివారం 20, సెప్టెంబర్ 2025

# వేతనాలు ఇవ్వండి మహాప్రభో

**-పైసలు లేక పస్తులు**
**-వేతనం పెంచమంటే అసలుకే ఎసరు**
**-పండుగకు కూడా పస్తులేనా?**
**-వెట్టి చాకిరి చేయిస్తూ వేతనాలు ఇవ్వరా?**



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ వసతి గృహాలలో డైలీ వేజ్ వర్కర్లుగా, ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న కార్మికులకు సుమారు 10 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారు ఆర్థిక బాధలతో అల్లాడుతున్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు వసతి గృహాలలో వెట్టి చాకిరీ చేస్తున్నప్పటికీ చాకిరి చేంతాడంత వేతనం గొర్రె తోకలా ఉందని ఈ వేతనంతో తాము కుటుంబాలను పోషించుకోలేమని కార్మికులు గత కొద్దిరోజులుగా గిరిజన వసతి గృహాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.ప్రజా పాలనలో పండగపూట కూడా పస్తులేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీతాలు కాకపోవడంతో పూట గడవడానికి పుస్తెలు అమ్ముకునే పరిస్థితిలో ఉన్నామని ప్రభుత్వం తమపై దయ చూపి వేతనాలు పెంచాలని బకాయిలు చెల్లించాలని కోరుతున్నారు. గతంలో ఇచ్చినట్లుగానే రూ 26,250 వేతనం ఇవ్వాలని వారు కోరుతున్నారు అయితే కొత్త జీవో వచ్చిందని చెబుతూ కేవలం రూ 11 వేలు మాత్రమే వేతనం ఇస్తామనడంతో వారు నిరసన వ్యక్తం చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఆ తక్కువ జీతం కూడా గత పది నెలలుగా పెండింగ్ లో ఉన్నది. పది నెలలుగా జీతం రాకపోవడంతో వారి బాధలు అన్నీ ఇన్నీ కావు. వేతనాలు రాక అప్పు పుట్టక అర్ధాకలితో అలమటిస్తున్నారు. వసతి గృహాల్లో పిల్లలకు వండి పెడుతూ వారి బాగోగులు చూస్తున్న కార్మికులకు జీతాలు రాక తమ ఇళ్లలో పిల్లలు అర్ధాకలితో అలమటిస్తుంటే చూస్తూ కన్నీరు పెట్టుకోవడం తప్ప చేసేదేమీ లేక చివరి ప్రయత్నంగా రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. గతంలో ఇచ్చినట్లుగానే ఎటువంటి కోతలు లేకుండా వేతనం ఇచ్చి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వారు కోరుతున్నారు.

**-ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలి - డైలీ వేజ్ వర్కర్ జి విజయలక్ష్మి**



ఎన్నో ఏళ్లుగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న వసతి గృహాలలో పనిచేస్తున్నాము. గతంలో రూ 26,250 ల జీతం ఇచ్చినప్పటికీ ఇప్పుడు కొత్త జీవా అని చెప్పి రూ 11 వేలు వేతనంగా ఇవ్వడం దారుణం. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలి కానీ అందుకు విరుద్ధంగా సగానికి సగం తగ్గించడం వల్ల కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. గత పది నెలలుగా వేతనాలు రాకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం స్పందించి మాకు గతంలో ఇచ్చినట్లుగానే వేతనం ఇచ్చి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలి.

**-527 జివో ను రద్దు చేయాలి- అవుట్ సోర్సింగ్ వర్కర్ మహేశ్వరి**

గతంలో మాకు రూ 11వేలు వేతనం ఇచ్చేవారు .527 జీవోను తీసుకువచ్చి కేవలం రూ 9వేలు మాత్రమే జీతం ఇస్తామంటున్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు



వసతి గృహాల్లో పనిచేస్తూ అప్పటి పిల్లలకు ఏ లోటు రాకుండా చూస్తున్నాం. మాకు పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా కొత్త జీవోలు అంటూ మా జీతాల్లో పూత పెట్టడం తగదు. ఇప్పటికి పది నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆ ఇబ్బందులను ఎవరికి చెప్పుకోలేక సతమతమవుతున్నాం. ప్రభుత్వం నుండి జీతాలు రాక,అప్పు ఇచ్చే నాథుడు లేక మా పిల్లలను ఫస్తులు ఉంచుతున్నాం. ఇప్పటికైనా మా అబ్బాయి దయ చూపి గతంలో ఇచ్చిన మాదిరిగానే వేతనాలు ఇచ్చి మా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతున్నామన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**-జోనల్ స్థాయి క్రీడా పోటీలను తిలకించిన సీఐ ,ఎంఈఓ**
**-బహుమతులను ప్రధానం చేసిన పెండ్యాల అప్పారావు కుమారులు**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** చంద్రుగొండ జోనల్ స్థాయి పాఠశాల క్రీడా పోటీలు శుక్రవారం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో జరిగాయి. అండర్ 14, బాల బాలికలు,అండర్ 17 బాలికలకు ఒక్కరోజు జరిగిన ఆటల పోటీలకు విశేష స్పందన వచ్చిందని పాఠశాల క్రీడల కన్వీనర్,జూలూరుపాడు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య తెలిపారు.ఆటల పోటీలను జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీ లక్ష్మీ, మండల విద్యాశాఖ అధికారి బానోత్ జూంకిలాల్ తిలకించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ ఆటల వల్ల మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆటల్లో చక్కటి క్రమశిక్షణతో పాల్గొని తోటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పాల్గొన్నారని అన్నారు.ఆటల వల్ల క్రీడాస్ఫూర్తిని పెంపొందుతుందని తెలిపారు. గెలుపోటములతో సంభందంలేకుండా క్రీడల్లో పాల్గొన్న బాల బాలికలందరికి అభినందనలు తెలిపారు. అనంతరం విజేతలకు పెండ్యాల అప్పారావు మెమోరియల్ ఆధ్వర్యంలో వారి కుమారులు పెండ్యాల రాజశేఖర్, శాంతారామ్ బహుమతులను ప్రధానం చేసారు. షిల్డ్ లను స్థానిక గ్రామ పెద్దలు ఇల్లంగి తిరుపతిరావు, బుడి పూడి ప్రభాకర్ రావు, బుడి పూడి ప్రతాప్, పోతురాజు రామారావు బహుకరించారు. ఈ కార్యక్రమంలొ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,పీడీ లు పాల్గొన్నారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు పెంచాలి

**-యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్**



ఆళ్లపల్లి,సూర్య (మేజర్న్యూస్)- కేజీబీవీ హాస్టల్లోని నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈ నెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ టియుఎన్ఐసి ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే మహాసభను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్, సహాయ కార్యదర్శి నూప భాస్కర్ చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావడంలేదని పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే సిబ్బంది సంఖ్య తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కొత్తగా మంజూరైన కేజీబీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు రూ 26 వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్ నాన్ టీచింగ్ వర్కర్ల మహాసభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## దమ్మపేటలో న్యాయం గెలిచింది

**-ఇది పట్టణ ప్రజల విజయం..**
**- జనసేన అధ్యక్షుడు షేక్ రహీం.**



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంకు నిర్మాణానికి, ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి విజయం నేడు వరించిందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం శుక్రవారం ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. దమ్మపేటలో న్యాయం గెలిచి అన్యాయాన్ని అంతం చేసేలా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడమే కాక అక్రమ పెట్రోల్ బంకు నిర్మాణ పనులను తొలగించి బస్టాండ్ ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించడం పట్ల పట్టణ ప్రజల విజయానికి ఇది తొలిమెట్టు అని అన్నారు. ఇది పట్టణ ప్రజలు సాధించిన విజయం అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హైకోర్టులో న్యాయపోరాటం చేసిన న్యాయవాదులు శిరీష, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు పట్టణ ప్రజలు యువకులు, గ్రామ పెద్దలు, తదితర మేధావులు కలిసి రావాలని ఆయన కోరారు.

## నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనూష



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి నూతన తహసిల్దారుగా సిహెచ్ అనూష శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆమె బదిలీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం నుంచి ఆళ్లపల్లి వచ్చారు. రెండు నెలల క్రితం ఇక్కడ విధులు నిర్వహించిన తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ అనూష మాట్లాడుతూ మండల ప్రజల సమస్యలపై రెవెన్యూ కు సంబంధించిన సర్టిఫికెట్స్ విషయంలో ప్రజలతో మమేకమై చురుకుగా విధులు నిర్వహిస్తూ నిరంతరం మా వంతు కృషి చేస్తామని మండల ప్రజలకు తెలిపారు. తదనంతరం ఆర్ఐ రామయ్య, రెవెన్యూ సిబ్బంది శాలువతో సత్కరించి స్వాగతం పలికారు.

## 21 న నాల్గవ తరగతి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశము

ఖమ్మం (సూర్య బ్యూరో):

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ, ఖమ్మం కార్యవర్గ సమావేశము 21 వ తేదీన ఆదివారము ఉదయం 10.00 గంటలకు జిల్లాశాఖ అధ్యక్షులు జి. బిక్కు అధ్యక్షతన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కో%-%ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్, సొసైటీ కార్యాలయము, ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం నందు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఈ సమావేశమునకు అన్ని డిపార్టుమెంటుల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని తాలుక అధ్యక్ష/కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగరములోని అన్ని శాఖల నాల్గవ తరగతి ఉద్యోగులు మహిళా ఉద్యోగులు అందరు ఈ సమావేశము ముఖ్యమైనదిగా భావించి విధిగా హాజరు కావాలనీ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.:ఎజెండా అంశములుఇండ్ల స్థలములు, తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మాజీ నగరశాఖ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు కు సన్మానము,అర్హత కలిగిన నాల్గవ తరగతి ఉద్యోగులకు ప్రమోషన్లు గురించి. తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నగరశాఖ నూతన కమిటి ఎన్నికలు,అవుట్ సోర్సింగ్ నాల్గవ తరగతి ఉద్యోగులకు ప్రతినెల జీతాలు ఇప్పించుట గురించి.సి.పి.యస్. రద్దు గురించి బతుకమ్మ పండుగ గురించి.

## మధిర లో 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి

**-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సంతకాల సేకరణ**



మధిర, సూర్య మేజర్ న్యూస్ :

మధిరలో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపియంపార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రసంగించారు. గత మూడు సంవత్సరాల క్రితం మధిర పట్టణం లో సుమారు 50 నుండి 60 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మండల కార్యదర్శి మంద సైదులు , నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ ,పెంటి వెంకటరావు,వుచ్చకాయల కిషోర్, అనుములు భాస్కరరావు, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 22 నుంచి అమ్మవారి శరన్నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాలు



కల్లూరు సెప్టెంబర్19(సూర్య న్యూస్):

కల్లూరు ఎన్ఎస్పి సమీపంలో తిరువూరు రోడ్డులో గల శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయంలో, సెప్టెంబర్ 22 నుంచి శరన్నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమ ల్లేశ్వరరావు, మాణిక్యమ్మ దంపతులు తెలిపారు. ప్రతిరోజు అమ్మవారికి వివిధ రూపాల అలంకరణలతో పూజలు 11 రోజులపాటు జరుగుతాయని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి ఉత్సవాలలో, బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఆ అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# అడ్డదారులలో యూరియా కట్టలు

**-కూపన్ ల పై రీసైకిలింగ్ అనుమానాలు.**



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

రైతులకు అందించే యూరియా కట్టలను అడ్డదారులలో వెళ్లిపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.వరి పొలాలు కు సరైన సమయంలో అందించాల్సిన నత్రజని నీ అందించేందుకు రైతులు ఎన్నో పాట్లు పడుతున్న అందించలేక పోతున్నారు. యూరియా కట్టలతో కోసం రైతులు తెల్లవారుజాము నుండే సొసైటీ కార్యాలయం వద్ద బారులు తీరి ఉన్న దొరకని పరిస్థితి.యూరియా కావలసిన రైతులు ముందుగా వ్యవసాయ అధికారిని కలిసి కూపన్ తీసుకొని లైన్ లో ఉంటే మాత్రమే యూరియా కట్టలు అందుతాయి.ఈ క్రమంలో వచ్చిన యూరియా కట్టలకు సరిపడ రైతులకు కూపనులు అందిస్తారు అలాంటిది కూపన్ తీసుకున్న రైతులు లైన్లో ఉంటారు కానీ యూరియా కట్టలు దొరకవు ఎందుకని సొసైటీ సంబంధించిన అధికారులు వ్యవసాయ శాఖ కుమ్మక్కై రీసైక్లింగ్ దందాలకు తెరలేపినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన కూపన్లు వచ్చిన యూరియా కట్టలు సరిపడా కూపనులు రైతులు వద్ద ఉన్నాగాని ఎందుకు ఇవ్వటం లేదని ఏవో బాలాజీని నిలదీశారు.అధికారుల బంధువులకు శ్రేయోభిలాషులకు రహస్యంగా కట్టలు ఇస్తున్నట్లు కూపనులు రీసైక్లింగ్ జరిగిందంటూ రైతులు ఆనోట ఈ నోట చెవులు కొరుక్కుంటున్నారు. వ్యవసాయ అధికారి ఇచ్చిన కూపన్ ప్రకారం యూరియా కట్టలు ఎందుకు ఇవ్వటం లేదని దీనికి కారణం ఏమిటి ఇది అధికారులే తేల్చాల్సి ఉందనీ శుక్రవారం స్థానిక మండల కేంద్రం వద్ద యూరియా అందించాలని ధర్నా నిర్వహించారు. సంఘటన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సూరజ్ తన సిబ్బందితో వచ్చి రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రైతులకు అధికారుల మధ్య పోలీసులు సమక్షంలోనే వాదోపవాదనలు జరిగాయి. సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న యూరియా కట్టలను రైతులకు ఇవ్వకుండా ఏం చేస్తున్నారని నిలదీశారు.ఈదందాలో ఓ పెద్దమనిషి పాత్ర క్రియాశీలకంగా ఉన్నట్లుగా అధికార పార్టీ అండదండలతో దందాకు తెరలేపినట్టుగా రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీ కార్యాలయాన్ని తన గుప్పిట్లో ఉంచుకొని తనకు కావలసిన బంధువులకు యూరియా కట్టలు అందిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తగు చర్య తీసుకుని రైతులకు యూరియా అందించే విధంగా కృషి చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా యూనిట్ గా బహుళ పంటల సాగు ప్రణాళిక సిద్ధం చేయాలి

**-మిర్చి, పత్తి రైతులను ఆదుకోవాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు**



సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :-

మిర్చి, పత్తి సాగు చేసిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం లాలా పురం లో జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ గత సీజన్లో మిర్చి, పత్తి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు అని మిర్చి ధర పాతాళానికి పడిపోయింది అని అన్నారు కేంద్ర ప్రభుత్వం మిర్చి కి కూడా ఇతర పంటలు లాగా కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ 20,000 నిర్ణయం చేయాలి అని అన్నారు మిర్చి సాగు విస్తీర్ణం తగ్గడల వల పత్తి, మొక్కజొన్న పంటల సాగు విస్తీర్ణం పెరిగి యూరియా కొరత ఆగస్టు సెప్టెంబర్ నెలలో తీవ్రంగా ఉంది అని, అదే మిర్చి సాగు ఉంటే ఆగస్టు లో ఆ మేరకు యూరియా సరఫరా డిమాండ్ తక్కువ ఉండేది అని జిల్లా యూనిట్ గా బహుళ పంటలు సాగు కి ప్రణాళిక లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జిల్లా యూనిట్ గా బహుళ పంటల సాగు ప్రణాళిక సిద్ధం చేయాలి అని డిమాండ్ చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి పంట కొనుగోలు వ్యవసాయ మార్కెట్ ఆవరణం లో చేయాలని అలాకాకుండా జిన్నింగ్ మిల్లులు వద్ద చేయడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు అని అన్నారు కేంద్ర ప్రభుత్వం నూతనం గా పత్తి కొనుగోలు కోసం తీసుకువచ్చిన నిబంధనలు రైతులకు నష్టం చేసే అవకాశం ఉందని అన్నారు పత్తి, మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య రైతు సంఘం నాయకులు సంక్రాంతి పురుషోత్తం, సంక్రాంతి పుల్లయ్య, సంక్రాంతి వెంకటనర్సయ్య,వేము బాబు, నామా శ్రీనివాసరావు, పాటి శ్రీనివాసరావు, చింత నిప్పు సత్యం తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

**-స్థానిక సమస్యల పరిష్కారానికి ఆందోళనలు ఉదృతం చేస్తాం.**

**- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**




సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :-

వైరా నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి కోరారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శివర్గం సమావేశం వైరా బోడేపూడి భవనంలో మచ్చా మణి అధ్యక్షతన జరిగినది. సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో ఉన్న సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో గత నెలలో గుర్తించిన వివిధ సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జరుగు పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సుంకర సుధాకర్, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంగా టీచర్ పదవి విరమణ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



పట్టణ పరిధిలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన జ్యోతి నిలయం హైస్కూల్ లో 39 సంవత్సరాల పాటు సాంఘిక శాస్త్రం అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తించిన మిరియాల మంగమ్మ శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ వేడుకను పాఠశాల సహోపాధ్యాయులు,కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎం.ఈ.వో నక్కా. రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సన్మాన గ్రహీత మంగా టీచర్,అగస్టీన్ రాజు దంపతులను ఎం.ఈ.ఓ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకురాలిగా సుమారు 39 సంవత్సరాలు విధులు నిర్వర్తించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత మంగా టీచర్ కు దక్కుతుందని ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం మంగ టీచర్ విశ్రాంతి సమయాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిసిలియమ్మ, ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, విచారణ గురువులు ఫాదర్ కృపాచారి, ఇతర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల జయరాజు,నక్క మోహన్ రావు,కొండా ప్రభుదాసు,చెరుకు శ్రీనివాస్, మధుసూదనాచారి, ఇతర అధ్యాపకులు,కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మిదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

శిక్షల శాతం మరింత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. శుక్రవారం ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. నేరాల నియంత్రణ, కేసు దర్యాప్తులు, ప్రజా భద్రత కోసం అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన కీలక అంశాలపై ప్రతేక దృష్టి సారించాలని అన్నారు. అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహరించాలి ఆదేశించారు. నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలని అన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేం దుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారుల పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి, పనితీరును సమీక్షించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని, అదే విధంగా, నేర పరిశోధనలు మరియు అరెస్టులలో సహాయపడే సిసిటివి కెమెరాలతో సహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. డిజిటల్ యుగంలో



పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ఎదుర్కోవడానికి, అవగాహన మరియు నివారణను పటిష్టమైన సాంకేతిక చర్యలను అమలు చేయాలని అధికారులను కోరారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనం మరియు నేర కార్యకలాపాలకు బలైపోకుండా నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా సెక్టర్ పోలీస్ ఆఫీసర్లు ముందస్తు, సమాచారం, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజా భద్రతను పెంపొందించే ప్రయత్నంలో, చోరీ కేసుల్లో నిందుతులను అరెస్టు చేయడం, అలవాటు పడిన నేరస్థులను ట్రాక్ చేయడం మరియు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు అందించే యూరియా పంపిణి సమయంలో సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, మురళి, ఎస్సై లు పాలొన్నారు.

## న్యూ మోడల్ బైక్ ని ఆవిష్కరించిన ఎస్ఐ వెంకటేష్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





న్యూ గ్లామర్ ఎక్స్ నూతన మోడల్ బైక్ ని వియ్యం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ ఆవిష్కరించారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలోని సత్తుపల్లి రోడ్డు దుర్గా మోటార్స్ వారి షో రూమ్ నందు షోరూం అధినేత చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో న్యూ గ్లామర్ ఎక్స్ అను నూతన బైకును స్థానిక ఎస్సై వెంకటేష్ ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ బైక్ విశిష్టతను, ప్రత్యేకతలను సూర్యం షోరూం నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో దుర్గా మోటార్స్ అధినేత చైతన్య రెడ్డి, వంగాముత్యాలబంజర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోగినేని రమేష్, భూక్య ప్రసాద్, వంగా నిరంజన్ గౌడ్, కాటినేని చెన్నకేశవరావు, పొట్లపల్లి ప్రసాద్, కొప్పుల రాంబాబు, బజ్జూరి గోపి, మల్లెల రాజా, బైక్ మెకానిక్ ఎండి ఇసూబ్, చీపి లక్ష్మణ్, శ్రీనివాసచారి, షోరూం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం విద్యార్థులు హజరు హాజరు కావాల్సిందే

**-ఇంగ్లీషు ను ఇంకా ఇంప్రూమెంట్ చేయాల్సిన అవసరం ఉంది**

**-పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాల్సిందేనని జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా ఆదేశించారు. మండలం లోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఉన్నత పాఠశాలల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలకొండపల్లి లో ఉన్నత పాఠశాల ను పరిశీలించగా...530 మంది విద్యార్థులకు 404 మంది 76 శాతం మాత్రమే పాఠశాలకు హజరయ్యారు. అదే విధంగా రాజేశ్వరపురం లో 586 మంది కి 462 మంది 79 మంది హజరయ్యారు. అలా కుదరదని నూరు శాతం హజరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. వచ్చే నెలలో మరో మారు వస్తానని విద్యార్థులు అంతా హజరు అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో విద్యా విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంగ్లీషులో ఉన్న సామర్థ్యంను స్వయంగా పరిశీలించారు. చదివించడంతో పాటు బోర్డులపై వ్రాయించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. నాణ్యత పై విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పై రాజీ బడవద్దని సూచించారు. విద్యార్థులకు న్యాన్యమైన ఆహారమును మాత్రమే అందించాలని సూచించారు.



అంగన్వాడి కేంద్రం భవిత కేంద్రాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. దివ్యాంగుల వద్దకు వెళ్లి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అంతా హాజరయ్యేలా చైతన్య కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషులో ఇంకా ప్రమోట్ కావలసిన అవసరం ఉందని అన్నారు. ఇంగ్లీష్ పదాలు వ్రాయడం నేర్పించడం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఎర్రయ్య మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు సెప్టెంబర్19(సూర్య న్యూస్):**





విద్యుత్ మరమ్మత్తుల కారణంగా యుపిఎస్ స్కూల్ రోడ్డు ,పుల్లయ్య బంజార రోడ్డు లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయా పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డ డాక్టర్

### తీవ్ర గాయాలతో ఖమ్మం తరలింపు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో వైద్యాధికారికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో పని చేస్తున్న వైద్యాధికారి రాగసుధ శుక్రవారం విధులలో భాగంగా హాస్పిటల్ ఆవరణలో నడుస్తుండుగా... ప్రమాదవశాత్తు జారి పడటంతో కాలు విరిగింది. దీంతో స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స చేయించి..మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. హాస్పిటల్ ఆవరణం బురదమయంగా మారటంతో బురద లో కాలు జారిపడినట్లు తెలుస్తుంది.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి...

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ. ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, డి.టి. అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చట చెత్త వేస్తే కఠిన చర్యలు

**- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన వీఎం బంజర్ పంచాయతీ అధికారులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఇచ్చట చెత్త వేయరాదు... చెత్త వేసినచో జరిమానా విధించబడునని పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పెనుపల్లి మండలం వీఎం బంజర గ్రామంలోని తిరువూరు రోడ్డులో స్థానిక ప్రజలు పొడి చెత్తను తడి చెత్తను పారవేస్తున్నారు. పంచాయతీ అధికారులు పలుమార్లు హెచ్చరించిన స్థానిక ప్రజలలోని కొందరు చెత్తను అక్కడే పడవేస్తున్నారు. చెత్తాచెదారం పేరుకుపోయి దోమలతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నివారణ చర్యలు చేపట్టవలసిందిగా కోరారు. దీంతో పంచాయతీ అధికారులు సిబ్బందితో ప్రాంతాన్ని శుభ్రం చేసారు. అంతేకాకుండా ఇక్కడ చెత్త వేయరాదు చెత్త వేసిన వారికి పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పంచాయతీ అధికారుల చర్యతో స్థానిక ప్రజలు, పర్యావరణ పర్యావరణ ప్రేమికులు, ఆరోగ్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే ప్రతి




గ్రామంలో పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పార వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించి చర్యలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# దళారులను నమ్మకండి

**-నిబంధనలకు లోబడి రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తా**

**-తల్లాడ మండల నూతన తహసిల్దార్ టీ.కరుణాకర్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



రెవిన్యూ సమస్యల విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, భూభారతిలో నిబంధనలకు లోబడి ఉన్న రెవెన్యూ సమస్యలన్నీటిని పరిష్కరిస్తామని తల్లాడ తహసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ దాడులలో భూభారతి ఆపరేటర్, గిర్దవర్ తో పాటు తాహసిల్దార్ వంకాయలపాటి సురేష్ చేజిక్కిన విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలో ఆయన స్థానంలో చింతకాని మండలంలో తాహసిల్దార్ విధులు నిర్వహిస్తున్న టీ కరుణాకర్ రెడ్డిని తల్లాడ మండల తహసీల్దారుగా బదిలీ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందినీ, స్థానిక జర్నలిస్టులను పరిచయం చేసుకొని మండల స్థితిగతులపై చర్చించారు. మండలంలో భూ సమస్యలపై అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పని చేస్తానని, భూ సమస్యలపై కానీ, నూతన రేషన్ కార్డులు జారీ విషయంలో గానీ, కుల, ఆదాయ సర్టిఫికెట్ల జారీ విషయంలో గానీ మండల ప్రజలు దళారులను ఆశ్రయించవద్దని పత్రికా ముఖంగా ఆయన మండల ప్రజలకు సూచించారు.

## కొనిజర్ల సబ్ స్టేషన్‌లో నేడు విద్యుత్‌కు అంతరాయం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

మరమత్తులు కారణంగా నేడు కొనిజర్ల సబ్ స్టేషన్ పరిధిలోని కన్స్యూమర్లకు విద్యుత్ అంతరాయం వుంటుందని సబ్ డివిజనల్ ఇంజనీరింగ్ కాశీమల్ల రాజారత్నం ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు మరమ్మత్తులు చేపడుతున్నట్లు నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని వినియోగదారులు అర్థం చేసుకోనీ సహకరించగలరని ఆయన కోరారు.



## మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఆ రేంరవి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన ఆ రేమ్ రవిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రామ్ రెడ్డి గారు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎం రవి మాట్లాడుతూ కబడ్డీ కి పూర్వైభం తెచ్చేలా తన సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు

# క్రీడా దుస్తులు వితరణ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్.ఎం.పి డాక్టర్ నర్సిరెడ్డి వితరణతో సుమారు 6,500 విలువగల క్రీడ దుస్తులు ను12 మంది విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.ఎన్ రాజు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మారబత్తుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు టీ. వెంకటేశ్వర్లు, సీతా కుమారి, గుర్రాల. నందిని, స్రవంతి, సత్యనారాయణ, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, కుటుంబరావు, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్యా సీన్ హై

**-ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ స్టికర్ ను అంటించిన అధికారులు**

**-చించేసిన సిబ్బంది ..?**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



అవినీతికి అలవాటు పడి, చేయితిరిగిన వసూల్ రాజాలు, ఎసిబి పేరెత్తితే ఎరుపెక్కుతున్నారు. ఆ మాట అంటేనే మైలు దూరం జరుగుతున్నారు .ఇటీవల తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి అధికారులను పట్టుకోవడానికి వచ్చిన ఎసిబి అధికారులు కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ స్టిక్కర్ అంటించారు. ఎసిబి అధికారులు అటు వెళ్లడమే ఆలస్యం, అధికారులు స్టిక్కర్ నీ చించేశారు. అవినీతికి అలవాటు పడ్డ కొంతమంది సిబ్బంది, తన చేష్టలను చూసి ఎవరు ఫిర్యాదు చేస్తారో అని ముందుగానే జాగ్రత్త పడ్డారనీ పలువురు గుసగుసలాడుకుంటున్నారు. స్టికర్ చించివేయడం కూడా నేరమే అన్న విషయం సిబ్బందికి తెలియంది కాదనీ, అయినా అలవాటుపడ్డ ప్రాణాలకు ఇదేమీ లెక్క కాదనీ ఆ స్టిక్కర్ లేదా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ ను చించివేసిన వారిపై ఏసిబి అధికారులు దృష్టి సారించాలని తల్లాడ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపండి

-బస్టాండ్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి..
-ఆర్టీసీ అధికారులకు ఆదేశించిన హైకోర్టు..
-హర్ష వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా.. పట్టణ ప్రజలతో గ్రామసభలు నిర్వహించకుండా ఆర్టీసీ అధికారులు పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చిన ఈ విషయం తెలిసిందే. కాగా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు లీజుకు ఇచ్చిన నాటినుండి పట్టణంలోని పలువురు యువకులు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా దీక్షలు ధర్నాలు నిర్వహించి బస్టాండ్ ను దక్కించుకోవాలనే సంకల్పంతో ముందడుగు వేశారు.

ఇదిలా ఉంటే పెట్రోల్ బంకుకు వ్యతిరేకంగా పట్టణ యువకులు ఎటువంటి ఉద్యమాలు చేపట్టిన ఆర్టీసీ అధికారులు పెట్రోల్ బంకు నిర్వాహకులు ఎటువంటి జంకు లేకుండా పెట్రోల్ బంకు నిర్మాణపు పనులు శరవేగంగా జరుపుకుంటూ పట్టణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా బంకు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన గ్రామ పెద్దలు, యువకులు స్థానిక హైకోర్టు న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ ను ఆశ్రయించగా పట్టణ ప్రజల అభీష్టం మేరకు ఆగస్టు 19వ తేదీన రిట్ పిటిషన్ నెంబర్ 246 08 నీ హైకోర్టులో దాఖలు చేశారు. ఈ దిశలోనే బస్టాండ్ ఆవరణంలో అక్రమంగా చేపడుతున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను హైకోర్టు న్యాయవాదులు శిరీష, గోళ్ళ గోపికృష్ణ యాదవ్ న్యాయపోరాటం చేస్తూ తీవ్రవాదో పవాదనలు కోర్టు వారికి వినిపించారు. ఈ దిశలో వాదోపవాదనలు విన్న హైకోర్టు జస్టిస్ భీమపాక నగేష్ అసలు ప్రయాణికులకు ఉపయోగపడే బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం



ఎందుకు అని ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు. పెట్రోల్ బంక్ నిర్మించడానికి ఎటువంటి ఆధారాలు ఉన్నాయో వారంలోగా హైకోర్టుకు



అందజేయాలని అప్ప టివరకు పెట్రోల్ బంకు నిర్మాణ పనులను ఆపివేయాలని ఈ నెల 15వ తేదీన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత జరిగినా హైకోర్టు ఉత్తం ర్వులను దిక్కరించి యధావిధిగా బస్టాండ్ పెట్రోల్ బంకు నిర్మాణాన్ని ఆపకుండా పనులను కొనసాగిస్తూ పట్టణ ప్రజలను, అధికారులను, హైకోర్టు నుండి ఉత్తర్వులు జారీ చేసిన జస్టిస్ ను అవమానపరిచే విధంగా ఆర్టీసీ అధికారులు, పెట్రోల్ బంకు గుత్తేదా రులు పనులను కొనసాగిస్తూ పట్టణ ప్రజల, యువకుల,సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలోనే బస్టాండ్ ప్రాంగణంలో చేపడుతున్న పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను తొలగించి బస్టాండ్ ను ప్రజలు, ప్రయాణికులు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు హైకోర్టు జస్టిస్ భీమపాక నగేష్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు, ఆర్డర్ కాపీను ప్రజలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకుండా పెట్రోల్ బంకు నిర్మాణం చేపడు తున్న ఆర్టీసీ అధికారులకు, సంబంధిత అధికారులకు అంది ంచాలని ఆదేశించారు. మధ్యంతర ఉత్తర్వులు రావడం పట్ల పెట్రోల్ నిర్మాణ పనులను తొలగించండి అనటం పట్ల పట్టణ ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు,జనసేన పార్టీనాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వారం రోజుల తర్వాత కేంద్రాలకు యూరియా..

- తెల్లవారుజాము నుంచే క్యూ కట్టిన రైతులు
గత నెల రోజులుగా



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండల వ్యాప్తంగా యూరియా కొరత సమస్య రైతులను వెంటాడుతూనే ఉంది. దీంతో అష్ట కష్టాలు పడుకుంటూ రైతులు సాగు చేసిన పంట పొలాన్ని కాపాడుకుంటున్నారు. వారం రోజుల నుంచి కేంద్రాలకు యూరియా సరఫరా పూర్తిగా ఆగిపోయింది.ఎట్టకేలకు శుక్రవారం ఉదయం ఏదులాపురం సహకార సంఘం, టేకులపల్లి సహకార సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన ఆయా సబ్ సెంటర్లకు యూరియా వచ్చింది. దీంతో ఎరువుల పంపిణీని అధికారులు ప్రారంభించారు. దీంతో వారం రోజుల క్రితం టోకెన్లు పొందిన వారితోపాటు, కొత్తగా టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో రైతులు తెల్లవారుజాము నుంచే ఆయా సెంటర్లకు చేరుకున్నారు.ఖమ్మం రూరల్ మండల పరిధిలో గుడిమల్ల, మద్దులపల్లి, తల్లంపాడు, పల్లెగూడెం, ముత్తగూడెం, ఎం వెంకటయ్య పాలెం, తీర్థాల కస్మాతాండాలో అధికారులు సబ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ సెంటర్లకు 200 నుంచి 400 వరకు యూరియా కట్టలు దిగుమతి అయ్యాయని తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున కేంద్రాలకు తరలివచ్చారు. ఎం వెంకటయ్య పాలెంలో ఏర్పాటు చేసిన సెంటర్ పరిధిలో మూడు గ్రామాల రైతులు ఉండడంతో పెద్ద ఎత్తున వచ్చారు. అయితే వారం రోజుల క్రితం టోకెన్లు పొందిన వారికి మాత్రమే యూరియా పంపిణీ జరుగుతుందని అధికారులు చెప్పడంతో క్యూ లైన్లో నిలబడిన రైతులు నిరాశతో వెనుదిరిగారు. మిగిలిన సెంటర్లలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం మక్క, వరి పంటలు పొట్ట దశలోకి రావడంతో సరిపడా యూరియా పిచికారి చేస్తేనే వెన్నుకు బలం ఉంటుందన్న ఉద్దేశంతో రైతులు ఎరువుల కోసం బారులు తీరారు. శనివారం నుంచి నిరంతరాయంగా యూరియా పంపిణీ చేస్తామని అధికారులు పదేపదే చెప్పినప్పటికీ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ గోడౌన్ పల్లెగూడెం వద్ద టెంటు, తాగడానికి నీరు వంటి వసతులు ఏర్పాటు చేయకపోవడంతో యూరియా కోసం వచ్చిన రైతులు చెట్ల కింద, చెట్లపొదల్లో కూర్చొని సేద తీరుతున్నారు. ఒక్కో సెంటర్లో ఒక్క విధంగా యూరియా పంపిణీ చేపట్టడంతో ఎలాంటి నిబంధనలు పాటించాలో అర్థం కావడం లేదని రైతులు వాపోయారు.

## డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**





ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారుసబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గోపయ్య మరణం బాధాకరం

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు
-కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన దుద్దుకూరి గోపయ్య కుటుంబ సభ్యులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం పరామర్శించారు. గోపయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం గోపయ్య కుమారుడు ఆంధ్రజ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దుద్దుకూరి రామారావు తొ మాట్లాడారు. దుద్దుకూరు గోపయ్య మరణం బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు తెలిపారు. గోపయ్య మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలొ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రనరేంద్ర కుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,సిపిఐ పార్టీ మండల నాయకులు యల్లంకి మధు, పోన్నెకంటి వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, గుడిమెట్ల సీతయ్య, చెరుకుమల్ల రాజేశ్వరరావు, వలమల సామేలు, కొండ వీరయ్య, కిలారి ముత్యాలు, అనుమల అశోక్, భద్రయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ పవన్..!

-పలు వాహనాలకు జరిమానా..!



**వైరా సూర్య టౌన్ న్యూస్ ః**
వైరా పట్టణంలో పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు ఎస్సై పవన్ మాట్లాడుతూ రాంగ్ రూట్ లో ప్రయాణం చేసేవారి పై పోలీసులు గస్తీ కాసి జరిమానా విధించారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో చాలా వరకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులే కావడంతో ట్రాఫిక్ నిబంధనలను పాటించిన వారిపై చర్యలు తీసుకుంటాము అన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ బండి కాయితాలు హెల్మెంట్ తతప్పనిసరిగా ధరించాలన్నారు.పట్టుపడిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి జైలుకు పంపనున్నారు.వాహనదారుల పెండింగ్ చలానాలు కట్టాలి. మద్యం సేవించి,నెంబర్ ప్లేట్లు లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలీల్ హెడ్ కానిస్టేబుల్ పాషా కానిస్టేబుల్ ఎస్సై పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఆటో కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

-కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాదయాత్ర, కలెక్టరేట్ ఎదుట ధర్నా





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో, రవాణారంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య నేతృత్వంలో చుంచుపల్లి మండలం బైపాస్ రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఆటో కార్మికులు చేపట్టిన పాదయాత్రకు సిపిఐ రాష్ట్ర పార్టీ పక్షాన కూనంనేని సంఘీభావం తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలోని మహిళలు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఈ పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సంక్షేమ పథకాల్లో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఈఎస్ఐ, భీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సబ్సిడీతో కూడిన రుణాలను ఆటోల కొనుగోలుకు అందించాలని కోరారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగిళ్ళ వీరస్వామి, వాసిరెడ్డి మురళి, నాయకులు వేల్పుల మల్లికార్జున్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బత్తుల సత్యనారాయణ, మర్రి కృష్ణ, ఆరేల్లి కృష్ణ, అబ్బులు, భాష, చింటూ, ముక్కెర లక్ష్మణ్, జోసఫ్, అమిత్, మంద శీను, బడుగు భాస్కర్, మాజీ కౌన్సిలర్స్ ధర్మరాజు, ఈసుబు, బోయిన విజయకుమార్ సిపిఐ నాయకులు మండల రాజేశ్వరరావు, మూడెత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలి



గుండాల,సూర్య(మేజర్న్యూస్)-లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుంచు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పగిడిద్దరాజు గద్దెల వద్ద నుండి ద్విచక్ర వాహనాలతో ప్రదర్శనగా వెళ్లి తాసిల్దార్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ 49 సంవత్సరాలుగా ఆదివాసీలకు అందవలసిన రిజర్వేషన్లను అక్రమంగా 1976లో వలస వచ్చినటువంటి లంబాడాలు దోచుకుంటున్నారని వారిని 342 ఆర్టికల్ క్లాస్ టు ప్రకారం ఎస్టీ జాబితాలో కలపలేదని అక్రమంగా చొరబడి ఆదివాసులకు దక్కవలసిన రిజర్వేషన్లను పూర్తిగా దోచుకుంటున్నారని, వీరిని వెంటనే తొలగించాలని అన్నారు. పూర్తి ఆధారాలతో భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని దీనిలో భాగంగానే గుండాల మండలంలో ఆదివాసీలను సన్నద్ధం చేయడం కోసం ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకురావడం కోసం ఇక్కడ ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నెల 28న ఆదివాసి సంఘాల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో భద్రాచలంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలగించేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని భద్రాచలంలో జరుగు బహిరంగ సభకు మండలంలో నుంచి ఆదివాసీలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సనప విష్ణు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సీతారాములు, చంద్రయ్య దొర, రామకృష్ణ, రమణబాబు ,లక్ష్మణ్, సందీప్, నాగరాజు అప్పయ్య, వీరస్వామి, మంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పి.ఆర్.టి.యు.టి.ఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.ఆర్.టి.యు.టి.ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, సంఘ భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై లోతుగా చర్చిస్తూ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా, తొలిసారిగా రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవులు స్వీకరించిన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, వీరికి ఘనమైన సన్మాన కార్యక్రమంను జిల్లా నాయకత్వం నిర్వహించింది. ఈ సన్మానం భద్రాద్రి జిల్లా పి.ఆర్.టి.యు.టి.ఎస్ ఉపాధ్యాయుల ఐక్యతను ప్రతిబింబించింది. మండల స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలు, స్థానిక సమస్యలు, సభ్యత్వ విస్తరణ, ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధి, పదోన్నతులు, వేతన భత్యాలు మరియు సిబ్బంది సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై లోతుగా చర్చించి, అనేక కీలక తీర్మానాలు ఆమోదించారు. రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఐక్యతే సంఘానికి బలమని, భవిష్యత్‌లో ప్రతి సభ్యుడు మరింత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ ఉపాధ్యాయ హక్కుల సాధనలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కృషిని వివరించి, జిల్లాల వారీగా సంఘ బలోపేతానికి అవసరమైన సూచనలు అందించారు. జిల్లా అధ్యక్షుడు పి. నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ సారధ్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, రవీందర్, కళావతితో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు గణనీయ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి

– సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న డిమాండ్



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- రైతులకు పండించిన పంటకు సరిపడా యూరియా అందజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం పార్టీ మండల కమిటీ సమావేశం కనితి రాము అధ్యక్షతన రేగళ్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పంటలు ఎరువుల దశ దాటిపోతున్న ఎరువులు లేక పంటలు ఎలా పండించుకోవాలని రైతాంగం దిగాలు చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై తీవ్రమైన వివక్ష చూపిస్తుందని, నెలలు గడిచిపోతున్న ఈ సీజన్ పంట కాలం పూర్తి నాటికైనా యూరియా వస్తుందో రాదో అనే నమ్మకం లేకుండా పోయిందని వారన్నారు. దీన్ని చూస్తేనే రైతుల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని వారన్నారు. ఇలాగే కొనసాగితే రైతులను కూడగట్టి ప్రత్యక్షంగా ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు, చర్ప సత్యం, పదం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పతంజలి సేవా కేంద్రం నిర్వాహకుడి మృతి

-ఘననివాళులు అర్పించిన మార్వాడి సమాజం.



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెంలోని పతంజలి ఆరోగ్య సేవా కేంద్రం నిర్వాహకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దివంగత జుగల్ కిషోర్ పంచార్య పెద్ద కుమారుడు విష్ణు కుమార్ పంచార్య గురువారం రాత్రి అకాల మృత్యువుకు గురి కావడంతో మార్వాడి సమాజం కన్నీరు మున్నీరుగా విలపించింది. మార్వాడి సమాజంలోని పెద్దలు శుక్రవారం విష్ణు కుమార్ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన ఆయుర్వేద వైద్య సేవలను కొనియాడారు. నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న వారిలో విష్ణుకుమార్ సోదరులుఅశోక్ కుమార్ పంచార్య, మార్వాడి సత్రం మేనేజర్ గోపాల్ పంచార్య,ఉమ్మడి ఖమ్మం జిల్లా విశ్రాంత రవాణా అధికారి ధనరాజ్ బజాజ్, అశోక్ రాటి, వల్లభ దాస్ దామోదర్ దాస్ అటాస్నియా, దుర్గ శంకర్ జాజు, శంకర్, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణారావు, ప్రముఖ సంఘ సేవకులు లగడపాటి రమేష్ చంద్, నరేంద్ర కుమార్ సోనీ, విమల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూట్యూబ్ ఛానల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ అవార్డ్స్

-బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రధాన కేంద్రంలో తెలంగాణ యూట్యూబ్ ఛానల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బెస్ట్ బతుకమ్మ అవార్డ్స్ కార్యక్రమం బ్రోచర్ ను శుక్రవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులు అనిశెట్టి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ అవార్డ్స్ పోటీలలో పాల్గొనే మహిళలు వారు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మకు సంబంధించిన రెండు నిమిషాల వీడియోను, ఒక సెల్ఫీ ఫోటోను సెల్ నెంబర్లు 9493517515, 8185005818, వాట్సాప్ ద్వారా వీడియోలను పంపించవలసి ఉంటుందన్నారు. ఈ బెస్ట్ బతుకమ్మల పోటీలకు మీరు పంపిన బతుకమ్మల వీడియోల ద్వారా సెలక్షన్ కమిటీ ఉత్తమ బతుకమ్మను నిర్ధారించి విజేతలను ప్రకటిస్తారు. కావున ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే పాల్గొని ఆకర్షణ ఏమైనా బహుమతులు గెలుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా,యూనియన్ గౌరవ అధ్యక్షులు రామ్ నరసింహారావు, కమలాకర్ లక్ష్మణ్, రవీంద్రనాథ్,వేణు, మహేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# నికర లాభం ప్రకటించి 35% వాటా చెల్లించాలి

**– టీబీజికెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడి**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** నికర లాభం ప్రకటించి వెంటనే 35% వాటా ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ముట్టడి చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ. ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడారు. గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను 4701కోట్లలో 33% ఇస్తామని ప్రకటన చేస్తూ రూ 2289 కోట్లను పక్కనపెట్టి రూ 2412కోట్లను మాత్రమే పంపిణి చేశారన్నారు. రూ 2412 కోట్లలో 33%పంచాగా 67%మరల సింగరేణి సంస్థ డెవలప్ మెంట్ కొరకే పక్కన పెట్టారు. ఈ లెక్కన చుస్తే 16.9% మాత్రమే పంపిణి చేశారన్నారు. గత 12సంవత్సరాలనుండి టీబీజీకేఎస్ రికేజీనైజ్ యూనియన్ ఉన్నప్పుడు 16% నుండి 32% వరకు నికర లాభంలో పంచడం జరిగిందని, కానీ ఇప్పుడు తక్కువ చూపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం చెప్పినట్లుగా యాజమాన్యం నడుచుకోవడం జరుగుతుందన్నారు. అందుకనే గత సంవత్సరం ఆడిట్ షీట్ను ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్ ) నాయకులు ఆరోపించారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలను తెలియపరచకపోవడం దుర్మార్గమని, గత%శీ%లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ జరిగినప్పటికీ వాస్తవ లాభాలను తెలియపరచక పోవడం పలు అనుమానాలతో పాటు భారీ ఎత్తున కుట్ర జరుగుతుందని ఆరోపించారు. వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ సెక్టార్లు క్రిందకు వచ్చే పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆర్థిక సంవత్సరంలో ప్రతి 3 నెలలకు ఒకసారి ఆ పరిశ్రమ ఉత్పత్తి, ఉత్పాదకతల లాభ నష్టాలను తెలియపరచాల్సి ఉంటుందని, కానీ సింగరేణిలో విచిత్రం ఏమిటంటే ఆరు నెలలు గడిచిన వాస్తవాలను ప్రకటించకపోవడం వింత ప్రక్రియగా మిగిలిపోయిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి వచ్చిన నికర లాభాలను ప్రకటించకుండానే సిఎస్ఆర్ డిఎంఎఫ్టి, నిధులను యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా నిబంధనలు పక్కన పెట్టి ప్రకటిస్తున్నదన్నారు. రెండు రోజులు క్రితం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల గాను రూ.146.70 కోట్లను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అంతేకాకుండా సిఎస్ఆర్ నిధుల కింద సింగరేణికి సంబంధంలేని సివిల్ ప్రిపేర్ అభ్యర్థులకు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు కోట్లాది రూపాయలను నిబంధనలు విరుద్ధంగా ప్రకటించడం జరిగినదని, ఈ గణాంకాలను పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి (2024–25) సుమారుగా అక్షరాల రూ.6400 కోట్ల పైన లాభాలు వచ్చినట్టుగా తెలుస్తుంది. యాజమాన్యం వెంటనే ఈ వాస్తవ లాభాలు ప్రకటించి నికర లాభాల నుంచి ఎటువంటి కటింగ్ లేకుండా 35 శాతం లాభాల వాటను వెంటనే ప్రకటించి సత్వరమే ఉద్యోగులకు అందజేయాలని అలాగే దసరా సెలవు అక్టోబర్ 2 వ తారీకు నుంఛి 3వ తేదికి మార్చాలని, ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మెమొరాండం అందజేశారు. వెంటనే ప్రకటన చేయకపోతే జిఎం ఆఫీస్ ల ముందు బతుకమ్మలను ఆడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి యాజమాన్యానికి నిరసన తెలియజేస్తామని కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ధర్నా కార్యక్రమంకు బయలుదేరి వస్తున్న తమ వర్కింగ్ ప్రెసిడెంట్ అదే విదంగా మా నాయకత్వాన్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజల పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులను ఎదుర్కోవడం జరిగింది అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కొత్తగూడెంఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, 11 ఏరియాల వైస్ ప్రెసిడెంట్ లు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, బ్రాంచ్ సెక్రటరీలు, పిట్ సెక్రటరీలు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సింగరేణి భవన్ ముందు ధర్నాను విజయవంతం చేశారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు లాభాల వాటా తేల్చాలి

**–పిఎస్ సి డబ్ల్యు యూ,టియూసిఐ**
**–రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి**
**–రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** లాభాలు ప్రకటించి కాంట్రాక్ట్ కార్మికులకు రూ 20వేల బోనస్ ను ప్రకటించాలని రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం కొత్తగూడెం రీజియన్ కమిటీ సమావేశం, కొత్తగూడెం ఆఫీసులో అమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో షేక్ యాకూబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో ఎంతో కాలం బొగ్గు నిల్వలు లేవని మాట్లాడటం సరికాదన్నారు. ఈ ప్రకటన వల్ల కార్మికులకు కంటిమీద కునుకు లేకుండా చేసిందన్నారు.సింగరేణి కార్మికుల సొమ్మును, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యేలకు సేఫ్ నిధుల పేరుతో సింగరేణినీ లూటీ చేస్తున్నారని అన్నారు. బంగారం కాపర్ పేరుతో సింగరేణి బొంద పెట్టాలని చూసే ప్రయత్నాన్ని విరమించుకోవాలనీ వారన్నారు.సింగరేణిలో పర్మనెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం మూలానే ఈరోజు సింగరేణిలో లాభాలు వస్తున్నాయన్నారు. ఈ లాభాలను ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు. వెంటనే జీతాల మీద కూడా కాంట్రాక్టు కార్మిక సంఘాలను పిలిచి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పి ఎస్ సి డబ్ల్యా యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి కోశాధికారి సి వై పుల్లయ్య, రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు అమర్లపూడి శరత్ పెద్ద బోయిన సతీష్, రీజన్ కమిటీ నాయకులు జాన్ సంజీవరెడ్డి రమేష్ షఫీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం సీనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపికలు

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ ఫుట్ బాల్ క్రీడాకారుల 5 గురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 21వ తారీకు మధ్యాహ్నం 2.30 గంటలకు కొత్తగూడెం స్థానిక ప్రకాశం స్టేడియంలో ఉమ్మడి జిల్లా సీనియర్ ఫుట్ బాల్ జట్టును ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేసి మహబూబ్ నగర్ లో ఈనెల 25.09.2025 నుండి 28.09.2025 వరకు రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్ బాల్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుట్ బాల్ క్రీడాకారులు పాల్గొన వలసిందిగా కమిటీ సభ్యులు తెలిపారు. సకాలంలో హాజరు కావలసిందిగా, వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకుని రావాల్సిందిగా తెలిపారు. పూర్తి వివరాలకు 9849418849, 994944655, 9441236384. సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# 35% లాభాల వాటాను కార్మికులకు కేటాయించాలి



**–ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముట్టడి**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు ఆధ్వర్యం లో శుక్రవారం జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ క్రమంలో సమస్యలను పరిష్కరించాలని జిఎం షాలెం రాజు కి మెమొరాండం అందజేశారు . అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. సి, యండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికుల కోసం ఒప్పుకున్న డిమాండ్ల పై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని, అదేవిధంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35% లాభాల వాటాను కార్మికులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేనిపక్షం లో కార్మికుల హక్కుల కోసం పోరాటం తప్పదని, సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం పిలుపునిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమం లో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శిలు గట్టయ్యా, రాము, వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్, ఆఫీస్ బెరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరలాల్, కుర్రు రమేష్, పిట్ కార్యదర్శిలు, మధుకృష్ణ, కిషోర్, నర్సింరావు, సౌజన్య, భరణి, సీనియర్ నాయకులు, సురేందర్, మురళి, క్రిస్టోఫర్, గుమ్మడివీరయ్య, కోటి,రవి, కుమారకృష్ణ, భుక్యరమేష్, బండి వెంకటరమణ, కుమార్, మహిళా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో మహిళా అదృశ్యం..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– దమ్మపేట లోని మల్లారం మోడల్ కాలనీకి చెందిన నారం రమాదేవి అనే మహిళ అదృశ్యం అయినట్లు స్థానిక యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈనెల 15వ తేదీన మల్లారం కాలనీలోని తన ఇంటి వద్ద నుండి అదృశ్యమైనట్లు ఆయన తెలిపారు ఈ క్రమంలోనే అదృశ్యమైన మహిళ రమాదేవి భర్త ముత్యాలరావు ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా అదృశ్యమైన మహిళకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.



# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం

-దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీ గా ఎన్.బలరామ్ కు అవార్డు
-ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారి ద్వారా పురస్కారం ప్రదానం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ ఆర్ ఎం కాంగ్రెస్ వారు గురువారం సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్కతా) ఛైర్మన్ , డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటేజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ రూ 1కోటి ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేల కు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.

# సింగరేణి మెయిన్ హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్స

– 8 కిలోల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం లోని నిపుణ వైద్యుల బృందం 65 ఏళ్ల వయస్సు గల మహిళకు 8 కిలోల బరువు గల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ ను విజయవంతంగా తొలగించారు. రోగి అనేక ప్రైవేట్ హాస్పిటల్ లలో తిరిగి ఎక్కడ కూడా శస్త్రచికిత్స చేయడం క్లిష్టం అని తెలిపిన తర్వాత సింగరేణి ప్రధాన ఆసుపత్రికి రావడం జరిగింది. ఈ శస్త్రచికిత్సను సింగరేణి ప్రధాన ఆసుపత్రి బృందం శుక్రవారం కంబైన్డ్ స్పైనల్, ఎపిడ్యూరల్ అనస్థీషియా కింద నిర్వహించారు.రోగి హైపర్ టెన్షన్, అనీమియా, ఇతర కో–మోర్బిడిటీలతో ఆసుపత్రికి వచ్చారు. వైద్యుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి శస్త్రచికిత్సకు సిద్ధం చేసి, సఫలీకృతం చేశారు.ఇంతకు ముందు ఈనెల 12న కూడా ఇదే ఆసుపత్రిలో ఇలాంటి కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ కేసు విజయవంతంగా పూర్తి చేశారు. వరుసగా రెండు ప్రధాన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సింగరేణి మెయిన్ హాస్పిటల్ వైద్యుల నైపుణ్యం మరియు అత్యాధునిక వైద్య సదుపాయాలు మరొక్కసారి నిరూపితమయ్యాయి. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో గైనకాలజీ, అనస్థీషియా, నర్సింగ్ ,పారామెడికల్ బృందాలు సమన్వయంతో పనిచేశారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది.ఈ శస్త్రచికిత్స లో సింగరేణి ప్రధాన ఆసుపత్రి గైనకాలజిస్ట్మాలతి, జనరల్ సర్జన్ వినూత్న, అనస్థియలిస్ట్ లు కాళేశ్వర్, కృష్ణమూర్తి, రవళిలు పాల్గొన్నారు.ఈ సర్జరీ లలో పాల్గొన్న వైద్య సిబ్బందిని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, , అడిషనల్ చీఫ్ మెడికల్ అధికారి ఉష అభినందించారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

-రెండు లక్షలు ఉద్యోగ హామీ అమలు చేయాలి...
-డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్ ) –కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీని పూర్తిగా అమలు చేయాలని అదేవిధంగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలు భారతీయ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సంవత్సరంన్నరపూర్తవుతున్న ఇచ్చిన ఆమెని పూర్తిగా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. యూత్ డిక్లరేషన్ ప్రకటించిన ఏ ఒక్కటి పూర్తిగా మొదలు కాలేదని, కేవలం 60 వేలు మాత్రమే భర్తీ చేశారన్నారు. ప్రతి నిరుద్యోగ యువతకి ఉద్యోగం వచ్చేంతవరకు రూ4వేలనిరుద్యోగ భృతి ఇస్తామనీ ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. అదేవిధంగా గ్రూప్స్ పరీక్షలు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని, మరోవైపు టీజీపీఎస్సీ కూడా నోటిఫికేషన్ల విడుదలలో, పరీక్షల నిర్వహణలో పూర్తి వైఫల్యం చెందింది. గ్రూప్ 1పరీక్షను పలుమార్లు వాయిదా వేయడం ద్వారా నిరుద్యోగులు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు . నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రెయంబవులు కష్టపడే చదువుకున్న వారికి పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం మూలంగా వారికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ బాధ్యత రాహిత్యం మూలంగా నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని అన్నారు. పరీక్షలను నాణ్యతగా పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులతో చర్చించి మార్గ నిర్దేశం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యూపీఎస్సీ తరహా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పుడు దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. పరీక్షల నిర్వహణను గాలికి వదిలేసిన ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అమలు చేయకపోవడం కాకుండా దేశవ్యాప్తంగా నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు పాద అవకాశాలు కల్పించకుండా యువతను మతతత్వం వైపు నడుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మూలంగా దేశంలో ఉన్న లక్షలాదిమంది నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉన్నది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వమే నడపాలి తద్వారా యువతకు ఉపాధి కల్పన చర్యలు చేపట్టాలి.స్కిల్ ఇండియా నినాదానికే పరిమితమైంది కొత్త ఉద్యోగాలు కల్పన లేదు. డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసై యువత పెడమార్గం పడుతున్నారు. దీన్ని నివారించాల్సిన పాలక ప్రభుత్వాలు పట్టినట్లుగా ఉంటున్నాయని విమర్శించారు..అనంతరం డ్రగ్స్ గంజాయిలను అరికట్టాలని స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ నాయకులు మధు విజయ్ అమల వీరబాబు జగన్ సంతోష్ రఘు శశి సిందుజా తదితరులు పాల్గొన్నారు.

# గరీబ్ పేట్ గ్రామాలకు సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ చేసిన జి.ఎం షాలేంరాజు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెంరాజు కొత్తగూడెం ఏరియాలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో బాగంగా గరీబ్ పేట్ గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు 15 సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ లను తీసుకొని ఎక్కడ వాటి అవసరత ఉన్న ప్రదేశాలలో అమర్చుకొని వాడుకోవలసినదిగా తెలిపారు. ఇంకా రాబోవు రోజులలో కూడా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో బాగంగా ఇలాంటి కార్యక్రమాలను సింగరేణి సంస్థ అందించడంలో ముందుంటుందని తెలియచేశారు. సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం డైరెక్టర్ (పి,పి) కే.వెంకటేశ్వర్లు సహకారంతో 15సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్, 4 విద్యుత్ స్తంభాలు, 100 ట్రీ గార్డ్స్ లను పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జీ.వి.కోటిరెడ్డి, వికె కూల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీరమేష్, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, జిఎం కార్యాలయంలోని వివిద విభాగల అధిపతులు ఇతర అధికారులు, సిబ్బంది యూనియన్ ప్రతినిధులు, గరీబ్ పేట్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రోహిణి, గరీబ్ పేట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
-యువ పార్టీ సభ్యుల సమావేశం



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్) – దేశంలో పెరుగుతున్న మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టడానికి యువత వామపక్ష భావజాలంతో పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన యువ పార్టీ సభ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువకులు మత్తు పానీయాలకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజానికి ఉపయోగపడే దేశభక్తియుత పౌరులుగా తయారు కావాలన్నారు. కులము మతము ప్రాంతం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేసి సాంస్కృతిక జాతీయవాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి తరుణంలో ప్రజలంతా సమానమేనని సమతా భావనను ఏర్పాటు చేయడానికి భారతదేశ లౌకిక తత్వాన్ని కాపాడడానికి యువత ముందుండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని కానీ ఈ దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాగా ఉన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి అక్రమాలు మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా తాము చైతన్యమై పోరాటాలకు రావడమే కాకుండా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత కూడా యువత తీసుకోవాలని ఆయన సూచించారు. మత్తు పానీయాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజ అభివృద్ధి కొరకు పాటుపడే దేశభక్తి కలిగిన యువతగా తయారు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల అమలుకై ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకై యువత మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య కారం పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, వీర్ల రమేష్, నాయకులు తులసిరామ్ ప్రసాద్, మోహన్ రావు, కాట్రాల తిరుపతిరావు, నిమ్మల మధు, అమల, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడదు

## - అందరికీ సరిపడా యూరియా అందిస్తాం

## -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్,**
కామేపల్లి మండలం నందు యూరియా పంపిణి కార్యక్ర మాన్ని జిల్లా జెడి పరిశీలించినారు. కామపల్లి సొసైటీ పరిధిలోని ముచ్చర్ల సబ్ సెంటర్లో యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించినారు. రైతులు మోతాదు ప్రకారమే యూరియావాడకం చేసుకోవాలని,యూరియాని దఫా దఫాలుగా వాడకం చేసుకోవాలని రైతుల అవసరానికి మేరకు యూరియా వస్తూ ఉన్నదని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి , ముచ్చరల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి .దీపక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రబునాయక్, కామేపల్లి సొసైటీ సెక్రటరీ గాదె నాగయ్య ,సొసైటీ సిబ్బంది శ్యాము, సత్యనారాయణ రైతులు దామోదర్ రెడ్డి, ఇమ్మడి రామనాథం, మన్నెని వెంకటేశ్వర్లు , కాట్రాల రాంబాబు కరలపూడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ప్రోగ్రెసివ్ రికగ్నైట్ టీచర్స్ యూనియన్ పి. ఆర్.టి.యు.రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి, సుంకర బిక్షం గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెళుతూ ఖమ్మంలోని హవేలీ వెస్ట్ సైడ్ లో ఉదయం ఎనిమిది గంటల సమయంలో పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం మొట్టమొదటిసారిగా ఖమ్మం విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ పూర్వ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సహకారంతో గురుకులాల టైం టేబుల్ మార్పించడం జరిగిందని , అదేవిధంగా రాబోయే అతి కొద్ది కాలంలో హెల్త్ కార్డులు అమలు అయ్యేవిధంగా ప్రాతినిధ్యం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, ఏ ఐ.ఎఫ్.టి. ఓ ఉపాధ్యక్షుడు చిత్తులూరి ప్రసాద్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు సాగర్ పాల్గొన్నారు.

# ఓట్ చోరీ పై సంతకాల సేకరణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఓట్ చోరీ పై రాహుల్గాంధీ చేపట్టిన ఉద్యమం కు తోడుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మాట్లాడారు...దొంగ హామీలు...దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ యువత ను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రతీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారని అన్నారు.ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ ప్రజలకు వివరించాలని సూచించారు.మోడీ, ఎన్నికల సంఘం కమ్మక్కై దేశ ప్రజల ఓట్లను దొంగిలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు,మర్రి శివ. కడియాల నరేష్, కొడిరెక్కల వినోద్,కాసాని సతీష్,గాయత్రి.పిట్టల సాయి,దేశబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనకై ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

## - పోస్టర్ ను ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్
## -ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం
## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి



**ఖమ్మ సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరంలోని డిసిసి కార్యాలయంలో ఈనెల 26న చాకలి ఐలమ్మ జయంతి రోజున జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ చేయబోతున్న ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నగర ఓబీసీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో తన ప్రయత్నాన్ని చేస్తుందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సహకారం లేకపోవడం వలన ఆలస్యం అవుతుందని అన్నారు. బీసీల కోసం ఆమరణ దీక్ష కూడా సిద్ధమైన శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు బండారు శ్రీనివాసరావు , బీసీ సంఘం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, ఉపాధ్యక్షులు అమృతం మల్లికార్జున్, కార్యదర్శి నాగేశ్వరరావు ,నగర మహిళా విభాగం అధ్యక్షురాలు గాజులు శ్రీదేవి , యువజన విభాగం అధ్యక్షులు కూరపాటి సతీష్, సీనియర్ నాయకులు గంగరాజు, వీరభద్రం ఎం శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఫ్రం వేస్ట్‌లో త్రివేణి కిడ్స్ ప్రతిభ





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
త్రివేణి విద్యార్థులు రకరకాల ఉపయోగకరమైన వస్తువులను వేస్ట్ మెటీరియల్ తో తయారుచేసేలా ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండ్లలోని వివిధ వేస్ట్ మెటీరియల్ తో అందమైన ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేసి ఈరోజు పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం గురించి త్రివేణి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉపయోగం లేదని మనం పారేసే వస్తువులను లేదా వ్యర్థాలను తిరిగి ఉపయోగించి, వాటితో కొత్త, ఉపయోగకరమైన లేదా అందమైన వస్తువులను సృష్టించడమే బెస్ట్ ఫ్రం వేస్ట్ అని ఇది పర్యావరణాన్ని కాపాడటానికి, వ్యర్థాలను తగ్గించడానికి, మరియు రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి ఒక మంచి పద్ధతి అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యర్థాలను ఉపయోగించి కొత్త మరియు వినూత్నమైన వస్తువులను తయారు చేయడం, వ్యర్థాలను జన సంచారక ప్రదేశాలకు పంపడాన్ని తగ్గించడం, తద్వారా పర్యావరణాన్ని రక్షించడం, పాత, పనికిరానివిగా కనిపించే వస్తువుల నుండి విలువైన వస్తువులను సృష్టించడం, ప్లాస్టిక్ బాటిళ్లను కత్తిరించి, రంగులు వేసి అందమైన కుండీలుగా, లేదా డబ్బాలుగా మార్చవచ్చు అని ఇది వ్యర్థాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడుతుంది అని మరియు వస్తువుల పునర్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది అని బెస్ట్ ఫ్రం వేస్ట్ వల్ల ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రతీ పల్లెలో పచ్చటి వాతావరణం ఉండాలి

## -మొక్కల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు,-ఎంపీడీఓ.యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రతీ పల్లెలో కూడ పచ్చటి వాతావరణం తో కళకళాలాడాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని అమ్మగూడెం లో శుక్రవారం అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు.మొక్కలకు స్వయంగా నీటిని అందించారు.మొక్కల పెంపకం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు బాధ్యత గా పని చేయాలని సూచించారు.

రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పచ్చటి తివాచీ పరిచినట్లు గా ప్రతీ రహదారి కి ఇరువైపులా మొక్కలు పెంచాలని సూచించారు.నాటిన ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు.చెట్ల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బీచ్ చలపతిరావు పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలు ఆన్లైన్లో వేధింపులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి చంద్రశేఖర్




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): చిన్నపిల్లల నుంచి కౌమార దశలో ఉన్న బాలల వరకు అంతర్జాలాన్ని ఫోన్ వినియోగించేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వి చంద్రశేఖర్ పేర్కొన్నారు స్కోప్ ఆర్ట్ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ మీటింగ్ హాల్ నందు పెరలిగల్ వాలంటీర్లకు ఉపాధ్యాయులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు యువకులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో అంతర్జాలము చరవాణి కంప్యూటర్ ట్యాబ్ మొదలగునవి వినియోగించడం ఆవశ్యకమైన సమయంలో పిల్లలు వాటిని వినియోగించేటప్పుడు అనేక రకాల వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు అతిగా వినియోగించడం వలన బాలలు అనేక రకాల మానసిక శారీరిక సామాజిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా సామాజిక మాధ్యమాలను అతిగా వినియోగించడం వల్ల వారి జీవితంలో విలువైన సమయాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు . కావున పారా లీగల్ వాలంటీర్లు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు ఈ విషయాల పట్ల విరివిగా విస్తృత ప్రచారం చేయాలని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరాలని సూచించారు పిల్లలు సాంకేతిక పరిజ్ఞానానికి త్వరగా ఆకర్షితులవుతారని ప్రతిదానికి సమయపాలన ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. జిల్లా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని నల్సా పథకాలు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ప్రయోజనాలను పారా లీగల్ వాలంటీర్లు నిరంతరం గ్రామస్థాయిలో ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు రాజీమార్గమే రాజీమార్గమని ఆయన నొక్కి వక్కాణించారు మరో అతిథి సైబర్ సెల్ డిఎస్పి ఫణిందర్ మాట్లాడుతూ నానాటికి ఆన్లైన్ వేధింపులు మోసాలు నేరాలు పెరిగిపోతున్నాయని వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అనవసరమైన లింకులను ఈ మెయిల్ లను లక్కీ డ్రా బంపర్ డ్రా ఫేకు ఉద్యోగ అవకాశం తదితర ఆకర్షణలతో సైబర్ నేరగాళ్లు వలపన్నుతారని డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలోనే లేదని అటువంటి ఫోన్లు కానీ మెసేజ్లు కాని వస్తే ప్రజలు భయపడవద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రక్షణ పొందాలని సూచించారు. ఆన్లైన్ మోసాల పట్ల 1930 నెంబర్ కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు స్కోప్ ఆర్ట్ డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలలు మహిళలు సురక్షితంగా ఉండడానికి గత 33 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు నిమిషానికి 16 మంది అంతర్జాలం ద్వారా వేధింపులకు గురవుతున్నారని దానిని 0 కి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం శిక్షణా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు సంబంధిత శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో బాలలందరూ సురక్షితంగా ఉండాలని సంతోషకరమైన బాల్యాన్ని ఆనందించాలని తమ ఆశయమని తెలిపారు అలాగే బాలల సంబంధించిన సమస్యలు ఏమున్నా చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలిపి రక్షణ పొందాలని తెలిపారు అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అంతర్జాల నిపుణుడు బాలినేని వెంకీ నాయుడు ఆన్లైన్లో మోసాలు ఏ విధంగా జరుగుతాయి అనవసరమైన యాప్లను ఎలా గుర్తించాలి మొబైల్ ఫోన్లో అనవసరమైన లింకులు వెబ్సైట్లు యాప్స్ ఇన్స్టాల్ కాకుండా టూల్ కిట్స్ ఎలా ఉపయోగించాలి, డీప్ ఫేక్ న్యూస్ ఎలా గుర్తించాలి, పిల్లలకు ఫోన్ ఇచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం నందు స్కోప్ ఆర్ట్ కోఆర్డినేటర్ కె సుజాత సైబర్ నిపుణుడు వెంకీ నాయుడు బాలినేని సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, షీ టీం కిరణ్ కుమార్, శోభ, పారాలిగల్ వాలంటీర్లు, బేబీ మూన్, మౌంట్ ఫోర్ట్, సెయింట్ జోసెఫ్, కత్తుల వీరమ్మ మెమోరియల్ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్.ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు

# పెరిగిన కమ్యూనిస్టుల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ

## -బిజెపితో ఎప్పటికైనా ప్రమాదమే

## -సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ : దేశంలో రోజు రోజుకు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని పెరిగిన అవసరాలకు అనుగుణంగా జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. పార్టీ -విస్తరణ, సైద్ధాంతిక అవగాహన, ప్రజా పోరాటాలే ఎజెండాగా మహాసభలు జరగనున్నాయన్నారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సిపిఐ 25వ జాతీయ మహాసభలు ఈనెల 21 -నుంచి 25 వరకు ఛండిఘర్లో జరగనున్నాయన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితులు, విస్తరణపై దృష్టి సారించాలని ఎజెండా రూపొందించడం జరిగిందన్నారు. యువతరానికి కమ్యూనిస్టు సిద్ధాంతం -పట్ల అవగాహన కలిగించేందుకు విస్తృతంగా సైద్ధాంతిక ప్రచారాన్ని నిర్వహించాలని దీనితో పాటే భారతదేశంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని సిపిఐ భావిస్తుందని ఆయన తెలిపారు. 21వ తేదీన మొహాలీలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభతో సమావేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. బిజెపితో దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించిందని, ప్రభుత్వ రంగాన్ని సైతం ప్రైవేటీకరిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. ముఖ్యంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే సంపద కొద్ది మంది చేతుల్లో పోగుపడుతుందని ఇది భవిష్యత్తులో దేశంలో అశాంతికి దారి తీస్తుందని హేమంతరావు తెలిపారు. ప్రజా పోరాటాలు మాత్రమే ప్రజా సమస్యలను పరిష్కరించగలవని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రతినిధి వర్గం శనివారం సాయంత్రానికి మొహాలీ చేరుకుంటుందని ఈ జిల్లా నుంచి ఎనిమిది మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన -సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేయాలి..

## -ఐక్యంగా ముందుకు సాగుదాం..

## -రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శాంతి యుత ఐక్య పోరాటాలకు సిద్ధమవుదాం..

## -షాదీఖానా, ఖబరస్తాన్, అన్ని మస్జిద్ లకు అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి విడుదల చేయాలి

## -ముస్లిం మైనారిటీల హక్కులను సాధనే అర్పివి లక్ష్యం..,-నూతన కమిటీ నియామకం పట్ల హర్షాతిరేకాలు..

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 వక్ఫ్ సవరణ చట్టంను తక్షణమే రద్దు చేయాలని, మనమంతా ఐక్యమై శాంతి మార్గ%శ%లో ముందుకు సాగుతూ..మన హక్కులను సాధించు కుందామని, హమ్ సబ్ ఏక్ హై నినాదంతో కార్యాచరణ ఉంటుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు..ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ గోపాలపురం ప్రాంత నూతన కమిటీ నియామకం జరిగింది.. ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల మాదిరిగా చూస్తున్న ప్రస్తుత రాజకీయ నేతలకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు గట్టిగా సమాధానం చెప్పే రోజు ఆసన్నమైందని ఆయన అన్నారు.. సమస్యల పరిష్కారాన్ని గాంధేయ, శాంతి మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన సూచించారు.. ప్రజాస్వామ్య దేశంలో సమస్యలు అనేకంగా ఉత్పన్నమవుతాయని వాటిని అప్పటికప్పుడే సంయమనంతో సమాలోచన చేసి మన హక్కుల సాధన కోసం సమిష్టిగా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమస్యలు ఉండవని ఆయన పునరుద్ఘాటించారు... ముస్లిం మైనార్టీల ప్రధాన ఎజెండాలో భాగంగా మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ప్రతి మండలంలో ఉర్దూ ఘర్ షాది ఖానా, ప్రతి గ్రామంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఖబరస్తాన్ కు స్థల కేటాయింపు, ప్రతి మండలానికి ఒక జనాజా వాహనాన్ని అందుబాటులో ఉంచే విధంగా తమ కార్యాచరణ ఉండబోతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా తమ సంస్థ కార్యక్రమాలు, నూతన కమిటీల నియామకాలు జరగ బోతున్నాయని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో శాంతి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో గ్రామ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఈకార్యక్రమాల్లో పాల్గొని తమ హక్కుల సాధన కోసం గళాన్ని విప్పే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి కార్యక్రమం శాంతి మార్గంలో నిర్వహించుకుంటూ తమకంటూ ఒక ప్రత్యేకతను



సాధించుకుంటామన్నారు..ఈకార్యక్రమంలో రాజ్యాంగ పరిర క్షణ వేదిక నిజాంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా (మున్నా) , మోమినాన్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూరుల్ హక్ (అడ్వకేట్), శ్రీనివాస నగర్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ ఘని పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, కూసుమంచి మండల అధ్యక్షులు కలిమ్, మౌలానా మహమ్మద్ తల్హా రాషిద్ మసూది, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, దోర్నకల్ మండల ఇంచార్జ్ జహంగీర్, ఖమ్మం టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లాహ్ బఖష్ , రఘునాధపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు..

### ఎల్బీనగర్.. గోపాలపురం ప్రాంతంలో నూతన కమిటీ నియామకం.

ఖమ్మం నగరంలోని ఎల్బీనగర్ గోపాలపురం ప్రాంతంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీ నియామకం జరిగింది.. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్కే జానీ మియా, మహమ్మద్ షఫ్రాన్, గౌరవ సలహాదారులు ఎస్కే ఖదీర్ పాషా, మహమ్మద్ అలీ అఫ్జల్, ఉపాధ్యక్షులుగా షేక్ మున్న, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ నవాజ్, కార్యవర్గ సభ్యులుగా షేక్ సమీర్, షేక్ బాబా, షేక్ నాగుల్ మీర, షేక్ ఫాజిల్, సుభాని, వసీం, మహబూబ్, రషీద్, సోషల్ మీడియా ఇన్చార్జిగా మహమ్మద్ నవాజ్ లు నియమితులయ్యారు..

# సమాజ సేవలో వైరా లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**– జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల**

**–పర్మినెంట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్న వైరా లయన్స్ క్లబ్**

**–మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల కు బాలికల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**



వైరా సూర్య ఆర్సీ

వైరా లయన్స్ క్లబ్ గత 18 సంవత్సరాలుగా సమాజ సేవలో సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతూ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని అన్నారు. వైరా న్యూ లిటిల్ ఫర్ స్కూల్లో జిల్లా కార్యక్రమంలో భాగంగా స్లైట్ ఫర్ కిడ్స్ విజన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరంవైరాలోని కొండబోలు వెంకయ్య చౌదరి మెమోరియల్ విద్యాసంస్థల్లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలకు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ చొరవతో మినరల్ వాటర్ ప్లాంట్ ను జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల డాక్టర్ కాప మురళీకృష్ణ తో కలిసి ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాసంగలపాటి రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్బుగ్రేట్ విజన్ క్లబ్బులు పర్మినెంట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతిస్తూ సమాజ సేవలో ముందంజలో ఉన్నారని వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఇప్పటికే వైరా లయన్స్ క్లబ్ కు ఇంటర్నేషనల్ మంచి గుర్తింపు లభించి ప్రశంసలను అందుకుందని ఆయన తెలిపారు భవిష్యత్తులో సేవలు ఎలా అందించాలో పిల్లలకు సూచించారు. పట్టుదల కృషితో పని చేస్తే సాధించలేనిది ఏమీ లేదంటూ పిల్లలకు ఉద్బోధ చేశారు ప్రతి పనిలో ఇష్టంగా పని చేస్తే దాని ఫలితాలు అమోఘంగా ఉంటాయని అన్నారు పి డి జి డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ ఏకాగ్రతతో పనిచేస్తూ సేవలందించటమే ముఖ్య ఉద్దేశమని ఆయనే సందర్భంగా పేర్కొన్నారు . యువ వికాసం ప్రోగ్రాం ద్వారా జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వాలని జిల్లా గవర్నర్ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఆర్ సి ఓ సి హెచ్ రాంబాబు స్థానిక ఎస్సై పి రామారావు లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు మోటివేషన్ స్పీకర్ పూర్ణ శశికాంత్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు కొనిజర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్స్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు మరికంటి రాంగోపాల్ ఏపూరి రాజారావు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు డి పావని వరమ్మ జరీనా జాన్ బి శారద గౌస్య సుగుణ జి విజయ శ్వేత ఎస్.కె జరీనా జె స్వాతి కల్పన పద్మజ మౌనిక శ్రీదేవి శ్రావణి పాల్గొన్నారు.

# యూరియా కొరతను పరిష్కరించండి

**– పత్తి దిగుమతి పై 11 శాతం సుంకం తగ్గించండి, – అఖిలభారత ఐక్య రైతు సంఘం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




పత్తి దిగుమతి పై 11 శాతం సుంకం తగ్గించడం రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను పరిష్కరించాలని పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని తదితర డిమాండ్లతో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో వందలాది మందితో ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ కి ఫారెస్ట్ అధికారులకు ధర్నా నిర్వహించి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది . పట్టణంలోని నీలం రామచంద్రయ్య భవనం నుండి ఫారెస్ట్ కార్యాలయం అక్కడ నుండి తాసిల్ కార్యాలయం వరకు వందలాది ప్రజలు రైతు కూలీలు ప్రదర్శన నిర్వహించినారు . ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశద్రోహ విధానాలను అవలంబిస్తూ రైతాంగ ప్రయోజనాలను విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశీయ పెట్టుబడిదారులకు ధారాధాస్తం చేస్తున్నాడని విదేశీ పత్తిని దిగుమతి చేసుకోవడానికి ఉన్న 11 శాతం సుంకాన్ని రద్దుచేసి ఈ దేశ రైతాంగానికి ఉరిబికించాడని రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టిస్తూ రైతాంగాన్ని దివాలా తీసేటువంటి చర్యలను విరమించుకోవాలని రాష్ట్రానికి అవసరమైన 9.91మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన పత్తి రైతులకు వరి రైతులకు ఎకరాకు 25వేల నష్టపరిహారం చెల్లించాలని ఫారెస్ట్ అధికారులు అమాయక ఆదివాసీలపై పెడుతున్న అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు రెవిన్యూ భూముల్లో బోర్లను విద్యుత్తు నిర్మాణాలను చేయకుండా అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకొని ఎండిపోతున్న రైతుల పంటలను రక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి నడికుదురు భాస్కరరావు బొజ్జ విశ్వనాథం తాటి రాజు కొర్స వెంకటేశు దుంప రాఘవులు మండల సభ్యులు కందిమల్ల ప్రసాదు అలివేలు ఉచ్చ కృష్ణవేణి మడివి వెంకటమ్మభద్రం జవాజి తోపాటు సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వేణు వెంటనే చెల్లించాలి

**మధ్యాహ్న భోజనం కార్మికుల జిల్లా కన్వీనర్ ఏఐటియుసి నిమ్మటూరి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 19 :**



బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా ఏఐటియుసి. కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కార్మికుల జిల్లా కన్వీనర్ఏఐటీయూసీ నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కల్లూరు మండలంలో డిసెంబర్ నుంచి సెప్టెంబర్ నెల వరకు 50 లక్షల వరకు బిల్లులు వేతనాలు పెండింగ్ ఉందని వెంటనే అందించాలని లేనిచో దసరా సెలవులు తర్వాత కోడిగుడ్డు బంద్ చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నెల వేతనాలు ఐదో తేదీలోపు చెల్లించాలని బీమా సౌకర్యం, ఏకరూప దుస్తులు ,అందించాలని అదేవిధంగా పాఠశాల స్వీపర్లకు నేరుగా ఖాతాలలో జమ చేయాలనికోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు , మధ్యాహ్నం భోజనంకార్మికులు సత్యవతి, వెంకటలక్ష్మి, రమాదేవి, అప్పమ్మ ,రేణుక అలివేలు, పాఠశాల స్వీపర్ల సంఘం మలేఖ, స్వరూప, మల్లయ్య, పిచ్చయ్య,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాపక్షం న్యూస్ కల్లూరు.

# విద్యార్థులు మంచి మార్గంలో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

**–మోటివేషన్ స్పీకర్ పూర్ణశశికాంత్**



**వైరా సూర్య ఆర్సీ:ు–**

విద్యార్థులు విద్యతోపాటు మంచి అలవాటుతో భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని కానీ నేడు యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూ ల్యమైన జీవితాలను నాశనం చేసుకుం టున్నారు అని మోటివేషన్ స్పీకర్ పూర్ణ శశికాంత్ అన్నారు. శుక్రవారం వైరాలోని శ్రీ కొండబోలు వెంకయ్య చౌదరి మెమో రియల్ విద్యాసంస్థలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో జిల్లా మెంటర్ అండ్ లీడ్ ఫోర్స్ పి డి జి డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ వికాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసు నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉత్తమ మార్గాలను ఎంచుకోవడం ద్వారా తమ వ్యక్తిగత ఎదుగుదల తో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ జీవితాన్ని పణంగా పెట్టి చదివిస్తారని పిల్లల విజయంతో వారి కష్టానికి సార్ధకత లభించి సంతోషపడతారని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు ఎన్ని అవరోధాలు వచ్చినా ధైర్యంగా నిలబడి ముందుకు సాగాలని అవగాహన కల్పించారు విద్యార్థులు ఆటల్లో చదువుల్లో శారీరక దృఢత్వం కోసం వాళు ఆటలు ఆడాలని వాళ్లు చదువుల్లో కూడా ముందుండాలని అన్నారు. నైతిక విలువలు క్రమశిక్షణ సమయపాలన పాటించినట్లయితే ప్రతి విద్యార్థి ఎలకటానికి ఎంతో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ఏదైనా ఒక పనిని నిర్ణీత కాలంలో చేయాలని లక్ష్యంగా పెట్టుకొని దాని చుట్టూ ప్రయత్నం చేస్తూ ఉంటే ఫలితం ఎప్పటికైనా చేరువ అవుతామని శశికాంత్ తెలిపారు. సమాజంలో పిల్లలు చాలామంది వ్యతిరేక భావనలతో మనసులు పాడు చేసుకుంటున్నారని ప్రతి ఒక్కరూ ఏకాగ్రత పట్టుదలతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో 300 మంది బాలికలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా 320 గవర్నర్ మదన్మోహన్ రేపాల జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాసంగలపాటి రాధిక జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు కొనిజర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు మరికంటి రాంగోపాల్ ఏపూరి రాజారావు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 20 సెప్టెంబర్ 2025

# శ్రీ షిరిడి సాయి మందిరంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- బతుకమ్మ ఆటపాటలు మరియు కోలాటాలు
- చండీ హెూమాలు కుంకుమ పూజలు



**వైరా సూర్య ఆర్ సిః-**

వైరా శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవములు నిత్య అలంకారములతో ఈనెల 22వ తారీకు సోమవారం నుండి ప్రారంభమవుతాయని శ్రీ షిరిడి మందిరి కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు మందిర కమిటీ సభ్యులు మిద్దె సుబ్బారావు లగడపాటి బోస్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు వెంకటేశ్వర్ రావు తెలిపారు స్వస్థ శ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వాస నామ సంవత్సర భాద్రపద శుక్ల విజయదశమి వరకు 22 వ తారీకు సోమవారం నుండి అక్టోబర్ 4వ తారీఖు శనివారం వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు .మందిరంలో ప్రతిరోజు కుంకుమార్చనలతో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు ప్రతినిత్యం విశేష దివ్య అలంకారములతో నవగ్రహా జప హెూమములతో అత్యంత వైభవపీతంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు గోమాత పూజా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు 22 వ వా తారీకు సోమవారం ఆశ్వీజ శుద్ధ పాడ్యమి రోజున శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి దివ్య దర్శనం వారికి ప్రదోషకాల పూజలు 23 వ తారీకు మంగళవారం ఆశ్వీజ శుద్ధ విదియ శ్రీ గాయత్రీ దేవి అవతారం 24 తారీకు బుధవారం ఆశ్వీజ శుద్ధ తదియ శ్రీ అన్నపూర్ణాదేవి అవతారం 25వ తారీకు గురువారం ఆశ్వీజ శుద్ధ చవితి శ్రీ కాత్యాయని దేవి అవతారం 26 తారీకు శుక్రవారం ఆశ్వీజ శుద్ధ చవితి రోజున శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం 27వ తారీకు శనివారం ఆశ్వీజ శుద్ధ పంచమి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారం 28వ తారీకు ఆదివారం ఆశ్వీజ శుద్ధ షష్టి రోజున శ్రీ మహా చండీ దేవి అవతారం 29వ తారీకు సోమవారం ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవి అవతారం 30వ తారీకు మంగళవారం ఆశ్వీజ శుద్ధ అష్టమి దుర్గాష్టమి రోజున శ్రీ దుర్గాదేవి అవతారం అక్టోబరు 1తారీకు బుధవారం ఆశ్వీజ శుద్ధ నవమి రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారం అక్టోబర్ 2 గురువారం ఆశ్వీజ శుద్ధ దశమి విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారం అక్టోబర్ 4 శుద్ధ ద్వాదశి శనివారం ఉదయం 10:30 నిమిషాలకు పూర్ణహుతి సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర మేళ తాళములతో అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్నామని కమిటీ పేర్కొంది. 26వ తారీకు శుక్రవారం శుద్ధ చవితి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం రోజున సామూహిక కుంకుమ పూజలు 28 తారీకు ఆదివారం శుద్ధ షష్టి శ్రీ మహా చండీ దేవి అవతారం రోజున చండీ హెూమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 29వ తారీకు సోమవారం శుద్ధ సప్తమి రోజున శ్రీ సరస్వతీదేవి మూలా నక్షత్రం రోజున అక్షరాభ్యాస కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 22వ తారీకు సోమవారం నుండి అక్టోబర్ 4వ తారీఖు శనివారం వరకు శ్రీదేవి శరన్న నవరాత్రుల సందర్భంగా నిత్యం జరుగు పూజలకు ప్రసాదాలకు హెూమాలకు కలిపి ఒక రోజుకు 3116 రూపాయలు నిర్ణయించడమైనదని మందిర కమిటీ తెలిపింది. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం నూకల అన్నపూర్ణ వైరా వారిచే శ్రీ లలితా విష్ణు సహస్రనామ పారాయణం 21వ తారీకు నుండి 29వ తారీకు వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు మాదినేని సునీత ఆధ్వర్యంలో మరియు మహిళా బృందం చే అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆటపాటలు మరియు కోలాటాలు వైభవంగా జరుపుతామని నిర్వాహకులు తెలిపారు ప్రతిరోజు నిర్వహించే ఉత్తమ



బతుకమ్మ అలంకారములకు బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. 29వ తారీకు సోమవారం సాయంత్రం మేళతాళాలతో బతుకమ్మల ఊరే గింపు సాగనింపటం బతుకమ్మ ఉత్తమ అలంకారాలకు బహుమతులు ఉంటాయని తెలిపారు. ప్రతి గురువారం సాయంత్రం7 గంటల నుండి శ్రీ సాయి మణికంఠ భక్త బృందం శ్రీ రామ భజన మండలి వైరా వారిచే భజన కార్యక్రమం మందిరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ రెండో తారీకు గురువారం శ్రీ షిరిడి సాయినాధుని మహాసమాధి చెందిన రోజున శతాబ్ది సంవత్సర సందర్భంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయి నామము భజనలు మరియు సత్సంగము మధ్యాహ్నం 2.15 నిమిషాలకు స్వామి వారికి పన్నీటి స్థానం నూతన వస్త్రాదరణ 2.30 నిమిషాలకు ప్రత్యేక హారతి సాయంత్రం 6:30 నుండి 8 గంటల వరకు మందిరంలో శమీపూజ లు ఉంటాయని ఆలయ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత కూపన్లు డ్రాలో గెలుపొందిన భక్తులకు బహుమతులు మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మ దంపతులు అందిస్తున్నారని 11 రోజులు అమ్మ వారికి పూజ చేసిన కుంకుమను భక్తులకు అందజేయబడుతుందని తెలిపారు. శ్రీ షిరిడి సాయి మందిరంలో అమ్మవారి విగ్రహా దాతలు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు నైవేద్యం దాతలు మిద్దె చిన్న సుబ్బారావు వెంకటరమణ రంగా కార్తీక్ సత్యవాణి దంపతులు అంది స్తున్నారని తెలిపారు. 11 రోజుల పూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీ శ్రీ రంగుపట్ల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని మందిర కమిటీ తెలిపింది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన టీఎస్ యుటిఎఫ్

- అప్రజాస్వామిక విధానాలు విడనాడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు







**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.గత సంవత్సర కాలంగా అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని,పది రోజుల క్రితం ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చి పోరాటానికి పూనుకున్నామని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న సందర్భంలో అనివార్యంగా ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇచ్చామని తెలియజేశారు.ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ బయలుదేరిన ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ జిల్లా వ్యాప్తంగా ఇండ్ల వద్ద అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలు మానుకొని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,నిరసన ఇంకా తీవ్ర రూపం దాల్చుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కల్లూరు, ఎర్రుపాలెం, వేంసూరు, ఏన్కూరు, చింతకాని ఇలా జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ నాయకులను అరెస్టు చేయటం ,వికలాంగులని కూడా చూడకుండా ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో మండల ఉపాధ్యక్షులు శ్రీదేవిని నిర్బంధించడాన్ని, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాంచంద్, మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య, ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. కమీషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు ఉద్యమాభినందనలు తెలియజేశారు.ఈ ప్రకటన తెలియజేసిన వారిలో బి. రాందాస్, బి.మంగీలాల్, డి.శ్రీనివాస్, జె.గోపి, రవి, బి.రఘురాం, బి.తులసీదాస్, బి.కిషోర్ సింగ్, షేక్.ఆసీబ్ మియా, జి.రమేష్ తదితరులు.

# తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా హడాహాక్ కమిటీ రద్దు.

- త్వరలో నూతన జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకుంటాం..
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు వెల్లడి..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీకి సంబంధించిన ప్రాథమిక, మాధ్యమిక కమిటీలు, అన్ని మెజారిటీ మండలాలకు హడహక్ కమిటీ అధ్యక్షులను గతంలో వేయడం జరిగిందని, పార్టీ నిర్మాణం రీత్యా పార్టీ బలోపేతానికి ఈ కమిటీలు ఎంతో దోహదపడాలి...కానీ ఆరోజు నియ మించబడిన మండల బాధ్యులు, జిల్లా బాధ్యులు నిర్మాణం పట్ల ఎలాంటి చర్యలు గైకొనక పోవడం జరిగిందన్నారు. నేటికీ సభ్యత్వాలు పూర్తి చేసినట్లుగా జిల్లా ఇన్చార్జిగా నాకు అప్పగిం చలేదని, సభ్యత్వాలు పూర్తికాకుండా మండల కమిటీలు పూర్తికాకుండా జిల్లాలో ఎలాంటి కమిటీలు నియామకం చేయడానికి ఏ ఒక్కరికి అధికారం లేదని, ప్రొఫెసర్ పార్టీ అధినేత కోదండరాం సమక్షంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలో 11 మంది బాధ్యులను సంప్రదించి మాత్రమే కమిటీలు వేయాలని, జిల్లా జనరల్ బాడీ సమావేశం పెట్టుకొని కమిటీలు నిర్మాణం చేసుకోవాలని, సభ్యత్వాలు , రుసుము జిల్లా ఇన్చార్జికి అప్పగించకుండా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పుకోవడం సరైనది కాదని, ఖమ్మంలో వేసిన ఏ ఒక్క కమిటీ చెల్లుబాటు కాదన్నారు. తప్పుడు నిర్ణయాలు తీసుకొని పార్టీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూసేవారిని రాష్ట్ర నాయకత్వం తగిన చర్యకు తీసుకుంటుందని, పార్టీని దిక్కరించిన, వ్యతిరేక కార్యకలాపాలు చేసిన క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈనెల 18న ఖమ్మంలో సర్దార్ హుస్సేన్, మరో వ్యక్తి కలిసి వేసిన కమిటీలను వాటిని గుర్తించడం లేదని, సభ్యత్వాలు రాష్ట్ర ఉమ్మడి జిల్లా ఇన్చార్జికి అప్పగించకుండా వ్యవహరించడం సరైనది కాదన్నారు.

త్వరలో రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో పెద్ద ఎత్తున సమావేశం జరుపుకొని జిల్లా అధ్యక్షులను పూర్తి స్థాయి కమిటీలు వేసుకోవడం జరుగుతుందని, హడాహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె సర్దార్ హుస్సేన్ తో పాటు అయన నేతృత్వంలో ఉన్న జిల్లా హడహక్ కమిటీని కూడా పూర్తిగా రద్దు చేయడం జరిగిందన్నారు.